# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 540 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :12 శుక్రవారం07 మార్చి2025

DIGITAL EDITION



రిపోర్టర్లు కావలెను

ప్రజా గొంతుక ఛానెల్ లో రెండు తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గాలకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉండి సమస్యల పక్షాన నిలబడే వారికి ప్రాధాన్యత


ప్రజా గొంతుక

CONTACT
9948686969
9676333440


# ఎస్సీ వర్గీకరణ కు తెలంగాణ కేబినెట్ ఆమోదం




ప్రజా గొంతుక డెస్క్ ఎస్సీ వర్గీకరణ ముసాయిదా బిల్లుకు తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. న్యాయ నిపుణుల సలహాలు తీసుకుని ముసాయిదా బిల్లుకు తుది మెరుగులు దిద్దాలని, న్యాయపర చిక్కులు లేకుండా చూడాలని సూచించారు.కాగా, సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో కేబినెట్ భేటీ కొనసాగుతోంది.కాగా, మాల, మాదిగ, డక్కలి.. ఇలా తెలంగాణలో 59 ఎస్సీ కులాలు ఉన్నాయి. ఆ జాబితాలోని కులాలకు ప్రభుత్వ విద్య, ఉద్యోగాల్లో కొంత శాతం వరకు రిజర్వేషన్ ఉంటుంది. తెలంగాణలో అది 15 శాతం ఉంది. అంటే వందలో 15 ఉద్యోగాలు ఈ కులాలకు చెందిన వారికే ఇస్తారు. అయితే, ఆ జాబితాలోని కులాల మధ్య కూడా అసమానతలు ఉన్నాయి. అందులో కొన్ని కులాలు ముందున్నాయి, మరి కొన్ని కులాలు వెనుకబడి ఉన్నాయని ఆయా కులాల వారు చెబుతూ వచ్చారు. దీనివల్ల ఎస్సీలకు మొత్తంగా ఇచ్చిన రిజర్వేషన్లను కొన్ని కులాలే ఉపయోగించుకుని ముందుకు వెళ్తున్నాయనీ, మిగతా వారు వెనుకబడే ఉంటున్నారనీ ఇతర కులాల వారు ఆరోపిస్తూ వస్తున్నారు.



## ఎండలు బాబోయ్ ఎండలు..

ప్రజా గొంతుక డెస్క్ ఏడాది వేసవి ప్రారంభంలోనే ఎండలు ఠారెత్తిస్తున్నాయి. తెలుగు రాష్ట్రాలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఉష్ణోగ్రతలు రికార్డ్ స్థాయిలో నమోదు అవుతుండగా..కొన్నిప్రాంతాలు నిప్పుల కొలిమిని తలపిస్తున్నాయి.. చాలా ప్రాంతాలలో వడగాల్పులు వీచే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది. ఈ క్రమంలో అమరావతి వాతావరణ కేంద్రం కీలక ప్రకటన విడుదల చేసింది. దిగువ ట్రోపోఆవరణములో కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాం, రాయలసీమలో పడమర – వాయువ్య దిశగా గాలులు వీస్తున్నాయని పేర్కొంది. అటు తెలంగాణలో సాధారణం కంటే అత్యధికంగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ముఖ్యంగా ఖమ్మం, హనుమకొండలో ఎండ మండిపోతోంది. ఇవాళ ఖమ్మంలో 40 డిగ్రీలకు దగ్గర్లో ఉష్ణోగ్రత నమోదయ్యే ఛాన్స్ ఉంది. హైదరాబాద్‌లోనూ 37 డిగ్రీలు దాటేస్తోంది ఎండ. తెలుగురాష్ట్రాల్లో మార్చిలోనే 125 ఏళ్ల తర్వాత రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతుండడం ఆందోళన కలిగిస్తోంది. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల మధ్య తీవ్రత ఎక్కువగా ఉంటుందని, ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు చెప్తున్నారు.




## పోసాని కి హైకోర్టులో ఊరట..

ప్రజా గొంతుక డెస్క్ సినీ నటుడు పోసాని కృష్ణమురళికి ఏపీ హైకోర్టులో ఊరట లభించింది. పోసానిపై విశాఖ, చిత్తూరు జిల్లాల్లో నమోదైన కేసుల్లో తొందరపాటు చర్యలు తీసుకోవద్దని పోలీసులను ఏపీ హైకోర్టు ఆదేశించింది.తదుపరి విచారణ వచ్చే సోమవారానికి వాయిదా వేసింది. రాష్ట్రవ్యాప్తంగా తనపై నమోదైన కేసులకు సంబంధించి క్వాష్ చేయాలంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు పోసాని.ఆదోని పోలీసులు అరెస్ట్ చేసిన కారణంగా పిటిషన్ ను హైకోర్టు కొట్టివేసింది. అదే విధంగా విశాఖపట్నం పోలీసులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా సూళ్లూరుపేట పోలీసులు నమోదు చేసిన కేసుల్లో వివరాలు సమర్పించేందుకు సమయం ఇవ్వాలని పీపీ కోరారు. ఈ కేసుకి సంబంధించి తదుపరి విచారణను సోమవారానికి వాయిదా వేసింది కోర్టు. అప్పటివరకు ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని పోలీసులకు హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది.

## ఎక్కడా రాజీ పడొద్దు

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఎక్కడా రాజీ పడొద్దని, రాష్ట్ర సమస్యలపై పార్లమెంటు ఉభయ సభల్లో పార్టీ ఎంపీలు గట్టిగా గళం వినిపించాలని సమావేశంలో వైఎస్ జగన్ ఆదేశించారు.





## రాష్ట్రంలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమే

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రంలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమే అని రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య అన్నారు. బీసీలందరూ బీజేపీ వెంటే ఉన్నారని, అందుకు మొన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలు నిదర్శనం అని తెలిపారు.బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య అధ్యక్షతన 40 బీసీ కుల సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా గవ్వల భారత్ కుమార్ ను ఆర్. కృష్ణయ్య నియమించారు.రాష్ట్రంలో బీసీ వాదం బలంగా ఉందని, పోరాటాల ద్వారానే అన్ని రాజకీయ పార్టీలు బీసీ నినాదం చేస్తున్నాయని ఆర్. కృష్ణయ్య అన్నారు. యువతకు ప్రాధాన్యత కల్పిస్తూ బీసీ సంఘాన్ని బలోపేతం చేయడానికి భరత్ కుమార్ కు ఈ పదవి అప్పగించినట్లు ఆర్ కృష్ణయ్య తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలో సాగుతుందని, రాష్ట్రంలో కూడా అదే అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే, బీసీనే ముఖ్యమంత్రి అవుతారని ఆర్ కృష్ణయ్య స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీసీ నేతలు గుజ్జ కృష్ణ, నీలా వెంకటేశం, భూపేష్ సాగర్, వేముల రామకృష్ణ, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.


## ఎమ్మెల్సీ ఎన్నికలు... రంగంలోకి రాములమ్మ !

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికలు హడావిడి నెలకొంటున్న నేపథ్యంలో.. రంగంలోకి రాములమ్మ దిగారు. ఎమ్మెల్సీ సీటు కోసం ఢిల్లీలో విజయశాంతి మంతనాలు జరుపుతున్నారు.మేరకు ఇప్పటికే ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేను కలిశారు విజయశాంతి. ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ సీటు కేటాయించాలని ఢిల్లీ పెద్దలను కోరారు విజయశాంతి. పార్టీ కోసం తాను చేసిన త్యాగాలను పరిగణనలోకి తీసుకోవాలని కోరారట విజయశాంతి.బీజేపీ నుండి బీఆర్ఎస్, బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్, కాంగ్రెస్ నుండి బీజేపీ, బీజేపీ నుండి గత ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలో చేరారు విజయశాంతి. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సీఎం అయిన తర్వాత%ొ% విజయశాంతి.. కాంగ్రెస్ పార్టీ అంటేనే అంటిముట్టనట్లే ఉన్నారు. అయితే%ొ% ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికలు హడావిడి నెలకొంటున్న నేపథ్యంలో.. రంగంలోకి రాములమ్మ దిగారు. మరి ఆమెకు టికెట్ ఇస్తారో లేదో చూడాలి.



# .తల్లిదండ్రులు కోల్పోయిన అనాధ పిల్లలకు ఆర్థిక సహాయం.

అందజేసిన జర్నలిస్ట్ ఐజ ఎం.మునిస్వామి, ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ జోగులాంబ గద్వాల జిల్లా: మార్చి6





గద్వాల జిల్లా మల్దకల్ మండలం చర్ల గార్లపాడు గ్రామంలో కొద్ది రోజుల క్రితం తల్లిదండ్రులు భారతి గుండె నొప్పితో మరణించారు. అలాగే భార్య మృతిని ఆర్థిక పరిస్థితులను తట్టుకోలేక భర్త వీరేష్ క్రిమిసంహారక మందును సేవించి భౌతికంగా దూరమైన సంఘటన అందరికీ తెలిసిన విషయమే.ఇద్దరూ తల్లిదండ్రులు భౌతికంగా దూరం అవ్వడంతో వారి పిల్లలు అనాధలుగా మిగిలిన కుమారులు కుమార్తె నందకిషోర్,గణేష్,వైష్ణవి జీవితాలు అంధకారంలోకి వెళ్లిన విషయం తెలుసుకున్న అయిజ పట్టణంకుచెందినజర్నలిస్టు మునిస్వామి చర్ల గార్లపాడు గ్రామానికి చేరుకొని తల్లిదండ్రులను కోల్పోయి అనాధలుగా మిగిలిన నందకిషోర్ నివాసంకు జర్నలిస్ట్ మునిస్వామి చేరుకొని నందకిషోర్ కు ఆర్థిక సహాయం అందజేసి మానవత్వాన్నిచాటుకున్నారు.భవిష్యత్తులో కూడా ఆ యొక్క కుటుంబానికి అండగా ఉంటామని అనాధలకు భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ మునిస్వామి వెంట న్యూస్ రిపోర్టర్ బిజ్వారం ఎస్.తిరుమలేష్, నందకిషోర్ కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# ఈ నెల 9 న జరగబోయే పద్మశాలి మహాసభలనువిజయవంతం చేయండి

ప్రజా గొంతుక మార్చి 6 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ



హలో పద్మశాలి చలో మహాసభ కు పద్మశాలీలందరూ తరలిరండి దేవరకొండ పద్మశాలి సంఘం ప్రచార కార్యదర్శి : పున్న వెంకటేష్ నేత. హైదరాబాద్నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో మార్చి 9న జరగబోయే 17 వ అఖిల భారత పద్మశాలి మహాసభ, 8వ తెలంగాణ ప్రాంత పద్మశాలి మహాసభలు హైద్రాబాద్ లో భారీ బహిరంగ పద్మశాలి మహాసభలను విజయవంతం చేయగలరని మహాసభలకు బంధువులందరూ తరలిరావాలని పద్మశాలి కుల మహాసభలను విజయవంతం చేయాలని దేవరకొండ పద్మశాలి సంఘం ప్రచార కార్యదర్శి పున్న వెంకటేష్ నేత తెలియజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హలో పద్మశాలి చలో మహాసభ అనే నినాదంతో పద్మశాలీల ఆత్మ గౌరవం కోసం, పద్మశాలీల హక్కుల కోసం పద్మశాలీలకు రాజ్యాధికారం కోసం జరగబోయే ఈ మహాసభలకు ప్రతి ఒక్క పద్మశాలి కుల బాంధవులు తరలిరావాలని మహాసభలను విజయవంతం చేసి పద్మశాలీల ఐక్యతను చాటి చెప్పాలని సందర్భంగా ఆయన అన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలంగాణలో కొనసాగుతున్న బిజెపి హవా.

కాంగ్రెస్ బిజెపిలో లేని గ్రాడ్యుయేట్లు, టీచర్లు.శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,మార్చ్ 6:



మెదక్ జిల్లా.శివ్వంపేట మండలం పరిధిలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి టిచర్ ఎమ్మెల్సీ మాల్యా కోమురయ్య, గ్రాడియోటర్ అభ్యర్థి చిన్న మైలై అంజిరెడ్డి కి ఓట్లు వేసి గెలిపించిన సందర్భంగా శివ్వంపేట మండలం టౌన్ లో సంబరాలు చేయ్యడం జరిగింది.ఇ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ కోండల్ రావు, మండల అధ్యక్షుడు పెద్దపులి రవి,నారయణ గారి వినోద్ కుమార్ , అశోక్, బిజెవైయం అధ్యక్షుడు బల్కంపేట భాస్కర్, జిల్లా యస్.సి మోర్చ షాబర్తి గిరి,శివ్వంపేట బూతు అధ్యక్షులు గౌడిగూడెం ప్రభు,దోంతి గ్రామ అధ్యక్షుడు సురేష్,యస్.టి మోర్చ మండల అధ్యక్షుడు బానోత్ భాస్కర్,సికింద్లపూర్ మాజి సర్పంచ్, కిసాన్ మండల మోర్చ అధ్యక్షులు ఆంజనేయులు చారి,రత్నపూర్ సుధాకర్, నాగరాజు, రత్నకర్,క్రిష్ట బిజెవైయం వైస్ ప్రెసిడెంట్ నాగరాజు గంగాయిపల్లి సంజీవ్ మాజి సర్పంచ్ గోప్య నాయక్,రాళ్ళపల్లి తాండ పెద్ద రమేష్, గూడూరు బూతు అధ్యక్షులు ప్రవిణ్ యాదవ్, మెదక్ నిజామాబాద్ కరీంనగర్ ఆదిలాబాద్ నలుగురు బిజెపి ఎంపీలు ప్రతి ఓటర్లను కలిసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి అభ్యర్థి చిన్న మైలు అంజి రెడ్డి గారు గెలుపు కోసం అహర్నిశలు కృషి చేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పెద్దపులి రవి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయ దంక మోగించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

# వేసవి ఎండల్లో ప్రజలు జాగ్రత్తలు పాటించాలి.

కలెక్టర్ బి. యం.సంతోష్ కుమార్,
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ జోగులాంబ గద్వాల జిల్లా: మార్చి 6



గద్వాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గట్టు మండలంలో పర్యటిస్తున్న గద్వాల్ సారధి ప్రభుత్వ కళాకారుల అవగాహనా కార్యక్రమలురోజు రోజుకు ఎండలు మండుతున్న సందర్భంగా ప్రజలు జాగ్రత్త గా ఉండాలని తగిన జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ కుమార్ సారథ్యంలో డిపిఆర్ఓ. ఆరిఫ్ ఉద్దిన్ అధ్యర్యంలో బుధవారం నాడు గట్టు మండలం మాచర్ల గ్రామానికి తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల అధ్యక్షులు మొహమ్మద్,రాహుల్, నేతృత్వంలో మాచర్ల గ్రామం లో ఎండ తీవ్రత లో జాగ్రత్తలు పాటించాలని వడదెబ్బ బారిన పడకుండా మనల్ని మనమే రక్షించుకోవాలని ప్రజలకు ఆట పాటలతో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం లో ప్రజలు అధికారులు మరియు కళాకారులు రేలారే ప్రసాద్, కేశవులు, రమాదేవి,భూపతి, కవిత,హజరత్,స్వామి,కృష్ణలు,పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగాం

బీజేపీ అచ్చంపేట పట్టణ అధ్యక్షుడు గండు శ్రీనివాస్ గౌడ్ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



రాష్ట్రంలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో రెండింటిని సొంతం చేసుకోవడం పార్టీ బలాన్ని, ప్రజాదరణను మరోసారి స్పష్టంగా చాటిందని బీజేపీ అచ్చంపేట పట్టణ అధ్యక్షుడు గండు శ్రీనివాస్ అన్నారు. తెలంగాణలో ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగామనేందుకు ఈ గెలుపు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో బీజేపీ శ్రేణులు మిఠాయిలు పంచుకుంటూ, టపాసులు పేల్చుతూ సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.మంగ్య నాయక్ మాట్లాడుతూ ఈ విజయం చిరస్మ రణీయమని, తమ బాధ్యతను మరింత పెంచిందని పేర్కొన్నారు. విజయాన్ని అందించిన తెలంగాణ మేధావులు, టీచర్లు, పట్టభద్రులు, శ్రమించిన పార్టీ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఆదిలాబాద్- నిజామాబాద్-కరీంనగర్ -మెదక్ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి,ఇదే సెగ్మెంట్ నుంచి టీచర్ ఎమ్మెల్సీగా మల్క కొమరయ్య గెలవడం గర్వకారణం అన్నారు. రాష్ట్రంలో ఏ ఎన్నికలు జరిగినా మేధావులు మొదలుకుని అన్ని వర్గాల ప్రజలు బీజేపీ వైపే మొగ్గుచూపుతున్నారనేందుకు ఇదే నిదర్శనం అని ఆయన అన్నారు.బీజేపీ జిల్లా కార్యదర్శి సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యుడు ఇస్లావత్ శ్రీను నాయక్ మాట్లాడుతూ ఎవరెన్ని కుట్రలు చేసినా,అసత్య ప్రచారాలతో బురదజల్లే ప్రయత్నం చేసినా తెలంగాణ ప్రజలు బీజేపీ వెంటే నిలబడ్డారు అని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం దున్నపోతు నిద్రను వీడి ప్రజా సమస్యల పరిష్కారానికి పాటు పడాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రేనయ్య, రాంచంద్రయ్య, బిమయ్య,గోలి రెనయ్య, పి.పత్య నాయక్, తేజస్విని,మహేశ్వరి,మధు భూపాని,భయ్య రాజు,చైతన్య చారి, అఖిల్ రెడ్డి,శివాజీ నరేష్,చందులాల్ చౌహాన్,శివ చంద్ర,సురేష్ కుమార్, వెంకటేష్,అనిల్, అభిరామ్,చందు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా మొదలు అయినా ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షలు. కలెక్టర్.

కామారెడ్డి ప్రజాగొంతుక ప్రతినిధి. కరుణాకర్



ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షలు ప్రశాంతంగా నేటి నుండి ప్రారంభం అయి ప్రశాంతంగా జరిగాయని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. గురువారం రోజున ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం లాంగ్వేజ్ పరీక్ష నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని 38 కేంద్రాలలో 7949 మంది విద్యార్థులకు గాను 7789 మంది విద్యార్థులు హాజరు కాగా, 160 మంది గైర్ హాజరయ్యారని తెలిపారు. ఇందులో 7278 మంది విద్యార్థులు జనరల్ అభ్యర్థులకు గాను 7137 మంది హాజరు అయ్యారని, 141 మంది గైర్ హాజరు అయ్యారని, వొకేషనల్ కోర్సులో 671 మందికి గాను 652 మంది హాజరు కాగా 19 మంది విద్యార్థులు గైర్ హాజరయ్యారని తెలిపారు.

# రక్తానికి ప్రత్యామ్నాయ మార్గం లేదు...

రక్తదానం ప్రాణదానంతో సమానమే..ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు..
ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్




కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రైవేటు వైద్యశాలలో కావ్య (28) గర్భస్రావం కావడంతో అత్యవసరంగా ఏ పాజిటివ్ రక్తం అవసరమని డాక్టర్లు సూచించడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవా రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలున్న సంప్రదించడంతో వారికి కావలసిన రక్తాన్ని రాజంపేట రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ ప్రసాద్ సహకారంతో అందించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బాలు కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్ లు మాట్లాడుతూ ప్రపంచంలో వైద్యరంగం ఎంతగానో అభివృద్ధి చెందినప్పటికీ రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు ఇప్పటివరకు కనుగొనలేకపోవడం జరిగిందని మానవత్వంతో ముందుకు వచ్చి సకాలంలో రక్తాన్ని అందజేసినప్పుడే ప్రాణాలను కాపాడగలుగుతామన్నారు. రక్తదానం చేసే రక్తదాతలకు గుండె జబ్బు క్యాన్సర్ కొలెస్ట్రాల్ సమస్యలు వచ్చే అవకాశాలు తక్కువగా ఉంటాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలియజేయడం జరిగిందన్నారు.రక్తదాత ప్రసాద్ కు జిల్లా రెడ్ క్రాస్ పక్షాన,ఐవిఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరఫున అభినందనలు తెలియజేశారు.

# గద్వాల జిల్లా కేంద్రంలో దివ్యాంగులకు వసతిగృహం ఏర్పాటు చెయ్యండి.


గట్టు మండల దివ్యాంగుల సంఘం సభ్యుడు శివరాజ్ కుమార్,
గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 6( ప్రజా గొంతుక):



జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల దివ్యాంగుల సంఘం సభ్యుడు తుమ్మల చెరువు గ్రామానికి చెందిన శివరాజ్ కుమార్ మాట్లాడుతూ... జిల్లా కేంద్రంలో దివ్యాంగులకు వసతి గృహం ఉండాలి అన్నారు. అలాగే జిల్లాలో దాదాపుగా దివ్యాంగులు పదివేల నుండి 20వేల జనాభా ఉన్నప్పటికీ వసతి గృహం లేదు అన్నారు. జిల్లా పరిధి కింద ఉండే మండలాలు గ్రామాలు దివ్యాంగులు ఇక్కడ వచ్చి చదువుకోవాలన్న మరియు ఉపాధి కోసం జిల్లా కేంద్రానికి రావాలన్న దివ్యాంగులకు వసతి గృహం అవసరమే అన్నారు.ఈ అంశంపైన జిల్లా అధికారులు,మరియు జిల్లా నాయకులు, వెంటనే ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని ఆయన కోరారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్

ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి 6, కొండమల్లేపల్లి.



కట్ట జంగమ్మ – కట్ట జంగయ్య ముదిరాజ్ గార్ల కుమార్తె రితిక శ్రీ – ప్రవీణ్ గార్ల వివాహా మహోత్సవ వేడుకల్లో భాగంగా నేడు చింతపల్లి మదనాపురం సిద్దాల దశరథ గార్డెన్ లో జరిగిన వివాహా మహోత్సవ వేడుకల్లో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ భవాని పవన్ కుమార్ , మాజీ జడ్పీటీసీ హరి నాయక్, మాజీ వైస్ ఎంపీపీ యాది గౌడ్, మాజీ సర్పంచ్ గోవర్ధన్,నాయకులు కట్ట నారయ్య,కట్ట శ్రీకాంత్ ,ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విజయోత్సవ ర్యాలీ నిర్వహించిన భారతీయ జనతా పార్టీ


ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్




తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ లో ఒకటి పట్టభద్రులలో ఒకటి భారతీయ జనతా పార్టీ విజయం సాధించిన సందర్భంగా మరియు తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్సీ ప్రాతినిధ్యంలో అత్యధిక సీట్లను సాధించిన సందర్భంగా ఉపాధ్యాయులకు మరియు పట్టభద్రులకు ధన్యవాదాలు తెలిపే విజయోత్సవాన్ని చౌటుప్పల్ పట్టణంలో ర్యాలీ నిర్వహించి బాణాసంచ కాల్చి మిఠాయిలు పంపిణీ చేయడమైనది చౌటుప్పల మున్సిపల్ అండ్ మండలం బిజెపి పార్టీ నుండి నుండి ఉపాధ్యాయులకు పట్టబద్రులకు ధన్యవాదాలు తెలుపుతూ ఉపాధ్యాయ సమస్యలపై నిరుద్యోగ సమస్యపై భారతీయ జనతా పార్టీ నిరంతరం పోరాడుతూ మీకు అండగా ఉంటుందని తెలియ చేస్తూ భవిష్యత్తులో తెలంగాణలో అధికారంలోకి రాబోయే పార్టీ భారతీయ జనతా పార్టీ అట్టడుగు స్థాయి నుండి ప్రతి ఒక్కరి కిన్యాయం జరిగే విధంగా నీతివంతమైన పరిపాలన అందిస్తుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో దూడల బిక్షం గౌడ్ రమణ గోని శంకర్ కంచర్ల గోవర్ధన్ రెడ్డి కైరం కొండ అశోక్ కడారి కల్పన పోలోజు శ్రీధర్ బాబు బత్తుల జంగయ్య గౌడ్ ముత్యాల భూపాల్ రెడ్డి రెక్కల సుధాకర్ రెడ్డి ఉడుగు వెంకటేశం గౌడ్ కట్ట కృష్ణ కడారి ఐలయ్య సప్పిడి లింగారెడ్డి ఓనం ధనంజయ తేలుకుంట్ల శ్రీధర్ బాతరాజు లింగస్వామి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

ప్రజా గొంతుక మార్చి 6 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ



కట్ట జంగమ్మ – కట్ట జంగయ్య ముదిరాజ్ కుమార్తె రితిక ప్రవీణ్ వివాహా మహోత్సవ వేడుకల్లో భాగంగా నేడు చింతపల్లి మదనాపురం సిద్దాల దశరథ గార్డెన్ లో జరిగిన వివాహా మహోత్సవ వేడుకల్లో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్కార్యక్రమంలో మాజీ ఎంపీపీ భవాని పవన్ కుమార్ , మాజీ జడ్పీటీసీ హరి నాయక్, మాజీ వైస్ ఎంపీపీ యాది గౌడ్, మాజీ సర్పంచ్ గోవర్ధన్,నాయకులు కట్ట నారయ్య,కట్ట శ్రీకాంత్ ,ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందించిన నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ డ్యాగం శివాజీ,

ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి



స్వామిరావుపల్లె గ్రామంలో కుమారుడి మరణంతో మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకున్న కీ"శే"కుచన రవి గారి కుటుంబాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ,నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి గార్ల సూచన మేరకు మృతుని కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యం అందించిన నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ డ్యాగం శివాజీ,మండల నాయకులు కూరతోట సురేష్ మరియు ఈ కార్యక్రమంలో మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఒలిగే నర్సింగరావు ,మండల పార్టీ ప్రధానకార్యదర్శి ఎడెల్లి శ్రీనివాస్ రెడ్డి ,మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుకినె నాగరాజు,మండల యూత్ నాయకులు ఇజ్జగిరి నరేష్,గంగారపు శ్రీకాంత్ లతో పాటు గ్రామ పార్టీ అధ్యక్షులు మోర్తాల బాపురావు ,కోర్కెల ప్రశాంత్,కాతరబాజి శ్రీను సీనియర్ నాయకులు .అనంతరావు,దాసరి రాజు,చిరంజీవి,చంద్రశేఖర్,.రాజేందర్,.లింగారావ్,రాజు యూత్ నాయకులు కోర్కెల వినయ్,శ్రీకాంత్,నర్సింగం లు పాల్గొన్నారు.

## నత్తనడకన డ్రైనేజి పనులు

పట్టించుకునే నాదుడే లేదు /భారతీయ జనతా పార్టీ

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ యాడ్ గేట్ ముందు అసంపూర్తిగా ఉన్న డ్రైన్ నిర్మాణం స్థానిక కాలనీల నుండి వస్తున్న మురుగునీరు సర్వీస్ రోడ్డు వెంట ప్రవహిస్తుండటంతో అట్టి ప్రదేశాన్ని బిజెపి నాయకులు సందర్శించారు. స్థానిక ప్రజలతో పాటు వాహనదారులకు పాదచారులకు దుర్గంధ వాసన రావడంతో పాటు దోమలు విపరీతంగా ఉత్పత్తి చెందుతున్నాయి డ్రయిన్ నిర్మాణం పనులు నత్త నడక నడుస్తున్న పట్టించుకునే అధికారులు, ప్రజాప్రతినిధులు లేరు మున్సిపల్ కమిషనర్ కు అనేకసార్లు విన్నపించుకున్న ఉపయోగం లేదు త్వరలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తాము. ఈ సందర్భనలో దూడల బిక్షం గౌడ్,రమణగోని శంకర్ కంచర్ల గోవర్ధన్ రెడ్డి పోలోజి శ్రీధర్ బాబు కడారి కల్పన కైరం కొండ అశోక్ బత్తుల జంగయ్య గౌడ్ రిక్కల సుధాకర్ రెడ్డి ముత్యాల భూపాల్ రెడ్డి ఊడుగు వెంకటేశం గౌడ్ కట్ట కృష్ణ దిండు భాస్కర్ పబ్బు వంశీ కడారి ఐలయ్య తేలుకుంట్ల శ్రీధర్ వనం ధనంజయ సప్పిడి లింగారెడ్డి బాతరాజు లింగస్వామి దూసరి సన్నీ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## బేతిగల్ లో గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ఠ

గామదేవతల ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి..– పాడి పంటలతో బేతిగల్ గ్రామం విరసిల్లాలి..
– బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న ప్రణవ్.ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



హుజురాబాద్ నియోజకవర్గం లోని వీణవంక మండల పరిధిలోని బేతిగల్ గ్రామంలో జరుగుతున్న భూలక్ష్మి,మహలక్ష్మి,బొడ్రాయి,సహిత పోచమ్మ తల్లుల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఆయనకు ఘనస్వాగతం పలికారు.అనంతరం గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఊరిని కంటికి రెప్పలా కాపాడుకునే గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమపూజలో పాల్గొనడం సంతోషాన్ని కలిగించిందని,గ్రామంలోని ప్రజలందరూ పండగకు రావడం వలన గ్రామమంతా సందడిగా ఉందని అన్నారు.శ్రమ తీసుకుని ఇంతటి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను అభినందించారు.ప్రతిష్ఠ మహోత్సవానికి తనవంతు సహకారాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో బేతిగల్ గ్రామశాఖ కాంగ్రెస్ నాయకులు,వీణవంక మండల నాయకులు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పుష్పాల వారి వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య

ప్రజా గొంతుక మార్చి 6 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి

అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండల కేంద్రంలో జరుగుతున్న పుష్పాల శ్రీదేవి – వెంకన్న దంపతుల కుమార్తె భార్గవి వివాహ వేడుకలో ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య పాల్గొని నూతన వధువు ను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూపా భాస్కర్,కల్లూరి కిషోర్,మండల కార్యదర్శి కోర్స రామకృష్ణ,కారేపల్లి మండల కార్యదర్శి గుమ్మడి సందీప్,మండల కమిటీ సభ్యులు శాస్త్రభోయిన వెంకటేశ్వర్లు,పుష్పాల రామారావు,పుష్పాల చందర్ రావు తదితరులు పాల్గొన్నారు.



## మొదటిప్రాధాన్యతమునుగోడునియోజకవర్గఅభివృద్ధి

వేసవి దృష్ట్యా ఎక్కడ కూడా తాగునీటి సమస్య రావద్దు పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు జరగాలి
చందూరు, చౌటుప్పల్ మున్సిపాలిటీ లలో మౌలిక సదుపాయాల కల్పన,అభివృద్ధి పనుల పై అధికారులతో సమీక్షలో. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు ఉండాలని అన్నారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు నియోజకవర్గంలోని చండూరు చౌటుప్పల్ మున్సిపాలిటీల లలో మౌలిక సదుపాయాల కల్పన, జరుగుతున్న అభివృద్ధి పనుల తీరుపై హైదరాబాదులో రెండు మున్సిపాలిటీల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.వేసవి దృష్ట్యా తాగునీటి సమస్యలు రాకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు.ఇప్పటివరకు కొత్తగా నిర్మించిన ట్యాంకులు, పైపులైన్లు వాటి కనెక్టివిటీ, త్రాగునీటి వనరుల లభ్యత పై కులంకశంగా చర్చించారు.2035 వరకు చౌటుప్పల్ మున్సిపాలిటీ జనాభా రెండు లక్షలకు పైగా పెరుగుతుందని పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి పనులు జరగాలన్నారు. చౌటుప్పల్ పట్టణంలోని రోడ్లన్నీ వెడల్పు చేయాలని 100 ఫీట్ల వెడల్పు,80 ఫీట్ల వెడల్పు,50 ఫీట్ల వెడల్పులలో రోడ్లు ఉండేలా ప్రణాళికలు జరగాలన్నారు.చిన్న కొండూరు రోడ్డు ను 80 ఫీట్ల వెడల్పు, తంగడపల్లి వలిగొండ రోడ్లను 100 ఫీట్ల వెడల్పుతో అభివృద్ధి చేసుకోవాలన్నారు. సర్వీస్ రోడ్ల వెడల్పు శాస్త్రీయంగా జరగలన్నారు. చౌటుప్పల్ పట్టణంలోని ఊర చెరువు అలుగు ద్వారా వచ్చే నీటిని సర్వీస్ రోడ్ కింది నుండి బయటకు వెళ్లేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు.రెండు మున్సిపాలిటీలలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఒకే చోట ఉండేలా ఇంటిగ్రేటెడ్ ఆఫీసెస్ భవనాలను నిర్మించుకోవడానికి కావలసిన స్థలాలను గుర్తించాలన్నారు..చండూర్ మున్సిపాలిటీలో జరుగుతున్న డ్రైనేజీ పనులు, తాగునీటి పైపులైన్ల పనుల అభివృద్ధి పై ఆరా తీశారు. ప్రతి పట్టణంలో డ్రైనేజ్ చివర తప్పనిసరి గా ట్రీట్మెంట్ ప్లాంట్(ఎస్టిపి) నిర్మించేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు.అభివృద్ధి పనుల ప్రణాళికలు మీరు రూపొందించండి.వాటికి కావలసిన నిధుల సమీకరణ నేను చూసుకుంటానని అధికారులకు తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో చౌటుప్పల్ చండూరు మున్సిపాలిటీల అధికారులు పాల్గొన్నారు.



## శ్రీనివాస్ కి ఘన నివాళులర్పించిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు చేబ్రోలు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

అలుపెరుగని బాటసారి మన తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు(పీఏ డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క (జననం1974-మరణం 2025)శ్రీనివాస్ సంస్మరణ సభలో పాల్గొన్న చేబ్రోలు ఈ సందర్భంగా చేబ్రోలు మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా ప్రజాక్షేత్రంలో సామాజిక రంగాలలో గౌరవ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రతిపక్ష, స్వపక్ష పీఏగా 1500 కి.మీ వారి వెంట పాదయాత్రలో నడిచి, ప్రజా సమస్యల పరిష్కార మార్గంలో పయనించి వారికి చేదోడు వాదోడుగా ప్రజల మన్ననలు పొంది ఇటీవల గుండెపోటు తో కన్ను మూయడం అత్యంత విషాదకరం అన్నారు.వారి లేని లోటు భర్తీ చేయలేనిదని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వై.హేమూన్ మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దారెల్లి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన బానోత్ సుఖ్యా కుటుంబానికి 25 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలి

గాయపడిన కూలీలకు కార్పొరేట్ వైద్యంతో పాటు 10 లక్షల ఆర్థిక సహాయం చేయాలి క్షతగాత్రులకు తక్షణ వైద్య సదుపాయం అందించాలి
బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట








వరంగల్ జిల్లా చెన్నారావుపేట జీడిగడ్డ తండాకి చెందిన మిర్చి పంట ఏరే వ్యవసాయ కూలీలు నర్సంపేట మండలం ఇటుకాల పల్లి ప్రాంతానికి ప్రయాణం చేస్తునటువంటి ఆటో వాహనం బోల్తా పడి భూక్యా సుఖ్య అనే వ్యవ సాయ కూలీ మరణించడం జరిగిందీ. మరణించిన భూక్య సుఖ్య కుటుంబానికి ప్రభుత్వం 25 లక్షల ఎక్స్ గ్రెషియా అందించి ఆ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు..మిగతా ముగ్గురు కూలీలు సీరియస్ గా ఉండడంతో వరంగల్ ఎంజీఎం కి తరలించడం జరిగిందీ. వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ లో తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్న కూలీల ఆరోగ్య పరిస్థితిని ఎంజీఎం సూపర్డెంట్ తో ఫోన్లో మాట్లాడి తెలుసుకున్నారు అనంతరం వారికి తక్షణం వైద్యసాయం అందించాలని కోరారుమిగత 36 మంది కూలీలు కాళ్ళు, చేతులు విరిగి , వివిధ గాయాలతో నర్సంపేట ఏరియా ఆసుపత్రిలో చికిత్స తీసుకు%శీ%టున్నారు.చనిపోయిన కూలీ కుటుంబ బాధ్యత ప్రభుత్వమే వహించాలి గత మూడున్నర సంవత్సరాల క్రితం కేసీఆర్ గారి ప్రభుత్వము ఉన్నపుడు నర్సంపేట ప్రాంత వైద్య , సహకారం కొరకు కార్పొరేట్ వైద్యం అందిచాలనే లక్ష్యం తో మెడికల్ కళాశాల, అతి పెద్ద దవాఖాన అందుబాటులోకి తీసుకు రావడం జరిగింది. ఇవాళ మార్పులో భాగంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన ఆసుపత్రుల్లో వైద్యులందరూ ఉన్న ఎలాంటి ఉపయోగాలు లేకుండా ఉంది. జీడిగడ్డ తండాలో 40 మంది ముత్తోజి పేట ప్రాంతంలో 12 మంది ప్రయాణికులకు గాయలవ్వడం జరిగింది. ఇలాంటి పెద్ద ఘటనలు జరిగినపుడు , ఇంత పెద్ద వ్యవస్థను ఉండి కూడా ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం వైద్యం అందించలేకపోతోంది కబ్జాలు కాంట్రాక్టుల పైన ఉన్న శ్రద్ధ పేద ప్రజలకు వైద్యం అందించడంలో లేకపోవడం దురదృష్టకరం. లక్షల మందికి వైద్య సాయాన్ని అందించే అతిపెద్ద మెడికల్ వ్యవస్థను పట్టించుకోకపోవడం, ఎలాంటి సమీక్షలు జరపకపోవడంతో ప్రజలు ఆరోగ్య సేవలకు దూరమవుతున్నారు.. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, మాజీ కౌన్సిలర్లు, పట్టణ ప్రధాన కార్యదర్శి, పట్టణ పార్టీ బాధ్యులు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు,

## నూతన దంపతులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట



బిఆర్ఎస్ పార్టీ నాయకులు అల్లి రాజయ్య - సుభద్ర దంపతుల కుమారుడు శ్రీకాంత్ - సౌమ్య వివాహ వేడుక కొమ్మల లోని విష్ణు ప్రియ ఫంక్షన్ హాల్ లో జరుగగా వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి,మండల పార్టీ నాయకులు,గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యం లో 386వ రోజు అన్నదానం

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట



యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో కల్లెడ గ్రామం, పర్వతగిరి మండలం, వరంగల్ జిల్లాకు చెందిన చిన్నపాక మమత - శ్రీకాంత్ దంపతుల కుమారుడు " చిన్నపాక తన్విక్ " పుట్టినరోజు సందర్భంగా తల్లిదండ్రులు చిన్నపాక మమత - శ్రీకాంత్ దంపతుల సహకారంతో స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమం ములుగు రోడ్డు, హనుమకొండ లో ఉన్న వృద్ధులకు 386వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో చిన్నపాక మమత - శ్రీకాంత్, కుమారుడు చిన్నపాక తన్విక్, కూతురు చిన్నపాక ఆద్య, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, ఊరటి రవికుమార్, సృజన, జ్యోతి, భావన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు, ఎస్.కె ముస్తఫా, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), యాద రవి కుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మండల భూపాల్, మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెళ్ళి కార్తిక్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు సీట్లు సాధించిన సందర్భంగా బిజెపి శ్రేణుల సంబరాలు


ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా







భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో, పార్టీ కార్యాలయం నందు బిజెపి శ్రేణులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు సీట్లు సాధించిన సందర్భంగా బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచడం జరిగినది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు నూప రమేష్.మాట్లాడుతూ మన బిజెపి పార్టీ మూడు ఎమ్మెల్సీ అభ్యర్థుల్ని ప్రకటించిన విషయం తెలిసింది. అందులో రెండు బీజేపీ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థులు గెలుపొందడం జరిగింది. ఒకటి పట్టభద్రులు అంజిరెడ్డి రెండవది టీచర్స్ ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య గెలుపొందడం జరిగింది. ఈ విజయంతో ఉపాధ్యాయ సంఘాల్లో బిజెపి పార్టీపై ఉన్న అపారమైన విశ్వాసం నమ్మకం మరింత బలపడిందన్నారు.భారతీయ జనతా పార్టీకి అండగా నిలిచిన తెలంగాణ ఉపాధ్యాయ పట్టభద్రుల విజయం కోసం నిత్యం శ్రమించిన పార్టీ కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి నేతృత్వంలోని బిజెపి పార్టీ ఏ ప్రత్యామ్నాయం అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ నెంబర్ బాబా పాహిం,జిల్లా కార్యవర్గ సభ్యులు గూనురి రమణ,సీనియర్ నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు. ఇర్పా సుబ్బారావు.తరుణ్ రెడ్డి.బంద మధు. శ్రీనివాస చారి.విశ్వనాధం.కుప్ప మాధవరావు.మల్లెల ప్రశాంత్. కొప్పుల సాయి.వినోద్ తదితరులు పాల్గొనడం జరిగింది.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది

ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి

బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నం మొగిలి సోదరుని కూతురు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి ఈ కార్యక్రమంలో మా మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ మాజీ ఎంపీపీ క్లస్టర్ బాధ్యులు మండల పార్టీ నాయకులు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు,

# గురుకుల పాఠశాలకు ల్యాండ్ ను కేటాయించాలి.

శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం భూమి ని గురుకుల పాఠశాలకు కేటాయించాలి.
నవతెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మ వెంకటేష్...ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి 647 సర్వే నెంబర్లు గల భూమిని గురుకుల పాఠశాలకు కేటాయించాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చి కోరడం జరిగింది..జమ్మికుంట పట్టణ కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన నవ తెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మ వెంకటేష్ మాట్లాడుతూ అనంతరం 1980లో అప్పటి ప్రభుత్వం జమ్మికుంట గ్రామపంచాయతీ పాలకవర్గం విద్యార్థుల భవిష్యత్తు ను గుర్తుపెట్టుకుని రేపటి తరానికి ఒక మంచి విద్యార్థులు ఉండాలని భావించి అప్పటి సర్పంచ్ కృష్ణంరాజు మరియు పాలకవర్గం శ్రీనివాసా ఇంగ్లీష్ మీడియం పాఠశాల వ్యవస్థాపకులు కీర్తిశేషులు కాంతారావు కి 35 సంవత్సరాల లీజు అగ్రిమెంట్ తో రెండు ఎకరాల భూమిని కేటాయించడం జరిగింది. కానీ దురదృష్టవశాత్తు కాంతారావు మరణించినాక శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం పాఠశాల మూసివేయడం జరిగింది. ఇది అదునుగా చూస్తూనే గత ప్రభుత్వంలో భూమినీ పోషించినటువంటి మున్సిపాలిటీ నాయకులు ప్రభుత్వం తమది అని భావించి ఖాళీగా ఉన్నటువంటి ఆ భూమిని క్రయవిక్రయాలు చేయడం జరిగింది. విద్యార్థి సంఘాలుగా మేము పలుమార్లు రెవెన్యూ మరియు మున్సిపాలిటీలో దరఖాస్తు పెట్టడం ద్వారా ఆ భూమి దొంగల చేతులకు పోకుండా ఆగింది మళ్లీ తిరిగి ఇప్పుడు ఆ భూమిని కొనుగోలు అమ్మకాలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈ భూమిని కలెక్టర్ ఎంక్వయిరీ నిమిత్తం సంబంధిత అధికారుల కేటాయించి ఆ భూమిని కాపాడి ఆ స్థలంలో గురుకుల పాఠశాల కానీ వసతి గృహాలకు గాని కేటాయించాలని కోరుతున్నాము అని తెలియజేశారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన జనసేన నియోజకవర్గ ఇన్చార్జి శివ కోటి

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట



మెగాస్టార్ చిరంజీవి అభిమాన సంఘం నాయకులుమరియు నర్సంపేట పట్టణ వాస్తవ్యులు పంజాల రాజు గౌడ్- రజిత గార్ల కుమార్తె అభిశ్రీ- శ్రీకాంత్ గౌడ్ గార్ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన జనసేన నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ మేరుగు శివకోటి యాదవ్ మండల నాయకులు బొబ్బ పృధ్వీరాజ్, షేక్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణఉద్యమసమయంలోజర్నలిస్టులదికీలకపాత్ర

జర్నలిస్టులను ప్రభుత్వం ఆదుకోవాలి.టి యు జెఏసి రాష్ట్ర అధ్యక్షులు సుల్తాన్ యాదగిరి

హైదరాబాద్ మార్చి 6 బాగు లింగంపల్లి ప్రజా గొంతుక డెస్క్.




తెలంగాణ ఉద్యమ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి,సీనియర్ జర్నలిస్ట్ షోయబ్ ఉల్లాఖాన్, జేఏసీ సెక్రటరీ జనరల్ టీ ప్రఫుల్ రాం రెడ్డి అన్నారు. గురువారం బాగ్ లింగం పల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ఆధ్వర్యంలో ది గ్రేట్ తెలంగాణ మిలియన్ మార్చ్ డే సందర్భంగా తెలంగాణ ఉద్యమ జర్నలిస్టుల ఆత్మీయ సమావేశం కే రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక భూమిక పోషించిన జర్నలిస్టులను గత ప్రభుత్వం విస్మరించిందని, రేవంత్ ప్రభుత్వం వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉద్యమ సమయంలో లాఠీలు, తూటాలను లెక్క చేయకుండా జర్నలిస్ట్ లు కవరేజ్ చేశారాని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు లక్ష్మీకాంతం, చర్చల చంద్రన్న ప్రసాద్,డోలక్ యాదగిరి, పెద్ద యాదగిరి,అంజలి, జర్నలిస్టులు పి కరుణాకర్, బి శ్రీనివాస్, నర్సింహా, అఖిలేష్, ఎం కిరణ్, సత్యం, గణేష్, శేఖర్,అనిల్, శ్రీధర్, రహీమ్, విజయ్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# బీ టీ పీ ఎస్ లో సీపీఆర్ విధానం పై అవగాహన కార్యక్రమం.

ప్రజా గొంతుక ప్రతినిధి నక్కల శ్రీనివాసరావు.



బి టి పి ఎస్ భద్రతా వారోత్సవాల నేపథ్యంలో ఉద్యోగులకు సీ పీ ఆర్ పై అవగాహన కార్యక్రమం గురువారం అసిస్టెంట్ కమాండెంట్ తిరుపతయ్య ఆద్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా బీ టీ పీ ఎస్ వైద్యులు మనోహర్, మణుగూరు ప్రభుత్వాసుపత్రి వైద్యులు నిఖిల్ లు బీ టీ పీ ఎస్ ఉద్యోగులు, కార్మికులకు సీ పీ ఆర్ పై అవగాహన కల్పించారు.ముఖ్యంగా విధి నిర్వహణలో ఉన్న సమయంలో హార్ట్ ఎటాక్ వంటివి సంభవించినప్పుడు కంగారు పడకుండా సీపీఆర్ ఏ విధంగా చేయాలి, తద్వారా ఎలాంటి ప్రయోజనాలు వుంటాయో వివరించారు. సీ పీ ఆర్ విధానం పై ప్రాక్టికల్ చేయించి చూపించారు. కార్యక్రమంలో బీ టీ పీ ఎస్ ఉద్యోగులు కార్మికులు, భద్రతాధికారులు పాల్గొన్నారు..

# గిరిజన ఆడపడుచు వివాహానికి పుస్తె మెట్టెలు అందజేసిన పబ్బ మహేష్ గుప్తా.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మార్చ్ 6:




మెదక్ జిల్లా.శివంపేట మండలం నాను తాండకు చెందిన తేజవత్ లక్ష్మణ్ లక్ష్మి కూతురు పూజ వివాహానికి ప్రముఖ సంఘాసేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా తన సొంత నిధులనుండి పుస్తె మెట్టలు అందజేశారు.తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా మాట్లాడుతూ ఆడపడుచు వివాహాలకు నాకు తోచిన సహాయ సహకారాలు ఎల్లప్పుడు అందజేస్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్,తాజా మాజీ ఉప సర్పంచ్ రాజపేట పద్మ వెంకటేష్, మాజీ సర్పచ్ అశోక్,మాజీ వార్డు సభ్యులు పోచా గౌడ్ ,వంజరి కొండల్, ముయ్యడి సింహం, దర్శన్ ,సాధక్,మోహన్ నాయక్, సురేష్ నాయక్,కిషన్ నాయక్, బాల్ సింగ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



# బొడ్డుపల్లి వారి వివాహ రిసెప్షన్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పాయ వెంకటేశ్వర్లు గారు.

ప్రజా గొంతుక ప్రతినిధి నక్కల శ్రీనివాసరావు. తేదీ 6.3. 2025.

అశ్వాపురం మండలం. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మల్లెలమడుగు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బొడ్డుపల్లి సత్యనారాయణ గారి అనసూయ దంపతులు కుమారుడు సాయికుమార్ వెడ్స్ మానస గార్ల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను అక్షంతలు వేసి ఆశీర్వదించి నూతన వస్త్రాలను అందజేసిన పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ పాయం వెంకటేశ్వర్లు గారు.ఈ యొక్క కార్యక్రమంలో అశ్వాపురం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు యువజన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వివాహానికి ఆర్థిక సహాయం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మార్చ్ 6:

మెదక్ జిల్లా.శివంపేట మండలం,పాంబండ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చాకలి మల్లెయ్య కూతురు మహేశ్వరి వివాహానికి 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన శివంపేట్ మండల్ పాక్స్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి ఈ విషయం పాక్స్ వైస్ చైర్మన్ నాయిని వేణుగోపాల్ రెడ్డి ద్వారా తెలుసుకొని వారి కుటుంబానికి గ్రామస్తుల చేతుల మీదుగా అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మైసయ్య యాదవ్, తాటికొండ నరసింహ గౌడ్, మన్నే లక్ష్మణ్, తూప్రాన్ వీరేష్, అక్కమేల్ల యాదగిరి యాదవ్, పెద్ద గోల నారాయణ అక్కమేల్ల చిన్న మల్లేశా, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోనే బీజేపీకి రిటర్న్ గిఫ్ట్ మంత్రి శ్రీధర్ బాబు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ :-




ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ మధ్య ఫెవికాల్ బంధం బయటపడిందని మంత్రి శ్రీధర్ బాబు విమర్శించారు.ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై గాంధీభవన్ లో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ కలిసి పని చేశాయని బీఆర్ఎస్ బలం అంతా కూడా బీజేపీ సపోర్ట్ చేసిందన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థిని ఆ రెండు పార్టీలు కలిసి ఓడించాయన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించడం ద్వారా కాంగ్రెస్ పార్టీకి రంజాన్ గిఫ్ట్ ఇచ్చామని బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి శ్రీధర్ బాబు కౌంటర్ ఇచ్చారు. మేం బీజేపీకి ఎన్నో గిఫ్టులు ఇచ్చాం. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి రంజాన్ గిఫ్ట్ ఇచ్చాయా? అని ప్రశ్నించారు. త్వరలో మరో పండగ వస్తుందని అప్పుడు మేము బీజేపీకి రిటర్న్ గిఫ్ట్ ఇస్తామన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉన్నప్పుడు తెలంగాణలో గెలిచిందా? అని ప్రశ్నించారు.బీఆర్ఎస్ బలం ఇంతేనా?తనకు పార్టీ మద్దతు ఉందని రవీందర్ సింగ్ ప్రచారం చేశారు. పరోక్షంగా రవీందర్ సింగ్ కు బీఆర్ఎస్ బలపరిస్తే మీ శక్తి ఇంతేనా? అని నిలదీశారు. రవీందర్ సింగ్‌కు వచ్చిన ఓట్లు ఆయన వ్యక్తిగతం అని బీఆర్ఎస్ ఓట్లు ఎవరికి పడ్డాయన్నారు. బలహీన వర్గాల పట్ల నిజంగా బీఆర్ఎస్ కు చిత్తశుద్ధి ఉంటే ఎందుకు బీసీ అభ్యర్థిని పోటీకి దించలేదని ప్రశ్నించారు. ఓటమిపై సమీక్షించుకుంటామని ఎక్కడ తప్పు జరిగిందో తెలుసుకుని సవరించుకుంటామన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు విశ్వసిస్తున్నారని చెప్పారు. అందువల్లే మా అభ్యర్థికి అన్ని ఓట్లు వచ్చాయని చెప్పారు. ఈ ఎన్నికలను మా పాలనకు రెఫరెండం కాదన్నారు. మేమెక్కడా ఈ మాట చెప్పలేదన్నారు. బీజేపీ గెలిచింది కాబట్టే ఈ ఎన్నిక రెఫరెండం అని మాట్లాడుతుందన్నారు. బీజేపీ గెలుపు అనైతికం అన్నారు. చెల్లని ఓట్లతో కాంగ్రెస్ పార్టీకి నష్టం జరిగిందని ఇది దురదృష్టకరం అని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో చెల్లని ఓట్ల విషయంలో ఓటర్లకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందన్నారు.మీ పతనానికి మొదటి అడుగుబీజేపీ, బీఆర్ఎస్ కలవడమనేదే వాళ్ల పార్టీ పతనానికి మొదటి అడుగు అని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఈ రెండు పార్టీల మధ్య బంధాన్ని పలపర్చుకోవడానికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో చాలా శ్రమించారని సైటైర్ వేశారు. మాకు ఎన్నికల్లో గెలవడమే ముఖ్యం అయితే మిగతా పనులను పక్కన పెట్టి స్థానిక సంస్థల ఎన్నికలకే వెళ్లేవాళ్లం కానీ కులగణన ప్రక్రియ పూర్తయ్యేకే ఎన్నికలకు పోవాలనే ఆలోచనతో ఉన్నాం కాబట్టే ఆలస్యం అయిందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నిక కులగణనకు సబంధించిన ఎన్నిక కాదన్నారు. కులగణన ఓట్ల కోసం చేయలేదన్నారు. 317జీవో సమస్యతో పాటు ఇతర సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించుకుంటూ వస్తున్నాం. పట్టభద్రులతో పాటు రాష్ట్రంలోని యువతను ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదన్నారు. పట్టభద్రులకు నైపుణ్యాన్ని పెంచాలని సీఎం దిశానిర్దేశం చేస్తున్నారన్నారు. బలహీన వర్గాలకు కోసం ప్రభుత్వం చేస్తున్న కులగణన సర్వేతో పాటు చట్టం తీసుకురావాలనే కమిట్మెంట్ తో పని చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి,అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాస్ చిత్రపటానికి నివాళు లర్పించినకాంగ్రెస్‌పార్టీనాయకులు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు




మల్లు భట్టి విక్రమార్క వ్యక్తిగత సహాయకుడు పి ఏ శ్రీనివాస్ గుండెపోటుతో దివంగతులు అవ్వటం జరిగింది . దశ దిన ఖర్మ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని ఆయన చిత్ర పటానికి నివాళులు అర్పించి..కుటుంబ సభ్యులను పరామర్శించారు. మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ధార బాలరాజు మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు చైతన్య మొదలగు వారు పాల్గొని నివాళులర్పించారు.

# పలు వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి.

గద్వాల్ జిల్లా ప్రతినిధి 6 మార్చి ( ప్రజా గొంతుక):

గద్వాల నియోజకవర్గ%శీ% మల్డకల్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో మరియు అయిజ పట్టణ జిల్లా కేంద్రంలో జరిగిన పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను అక్షంతలు వేసి ఆశీర్వదించిన గద్వాల శాసనసభ్యులు బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి వారి సతీమణి బండ్ల జ్యోతి శుభాకాంక్షలు తెలియజేశారు.వారు వెంట ఆలయం కమిటీ డైరెక్టర్స్ మధుమతి రాధా రెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్, నాయకులు అజయ్, వెంటకన్న, ఆంజనేయులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్ హెచ్ఎం డీఈవో లకు జీవో నెంబర్ 60 ప్రకారం జీతం 22 వేల 750లు చెల్లించాలి

ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ డిమాండ్ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ :-




నేషనల్ హెల్త్ మిషన్ స్కీములో డేటా ఎంట్రీ ఆపరేటర్స్ గా పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు అతి తక్కువ జీతాలు చెల్లించటం అన్యాయమని, డిగ్రీలు పాసై ఉద్యోగ అర్హత పొంది సెలక్షన్ కమిటీ ద్వారా ఎన్నిక అయినటువంటి డేటా ఎంట్రీ ఆపరేటర్లకు జీవో నెంబర్ 60 ప్రకారం 22750 రూపాయల జీతం రావలసి ఉండగా వారికి కేవలం 15 వేల జీతం మాత్రమే చెల్లించటం ఎన్.హెచ్.ఎం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ విమర్శించారు.గురువారం ఎన్.హెచ్.ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటియుసి) ఆధ్వర్యంలో డేటా ఎంట్రీ ఆపరేటర్ల ధర్నా కోటీలోని ఎన్.హెచ్.ఎం డైరెక్టర్ కార్యాలయం ముందు జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిహెచ్సిలో ఉదయం నుండి సాయంత్రం వరకు ఉండి అన్ని ఆన్లైన్ల వర్కులను చేయటం జరుగుతుందని గత అనేక సంవత్సరాలుగా ఉద్యోగాలు నిర్వహిస్తున్న గతంలో జీవో నెంబర్ 510లో గత ప్రభుత్వం అన్యాయం చేసిందని ప్రస్తుత ప్రభుత్వమైన కనీస వేతనాల జీవో అయినటువంటి 60ని అమలు చేసి ఈ ఉద్యోగులకు న్యాయం చేయాలని అయన అన్నారు. ఈ స్కీములో కొద్ది మంది ఉద్యోగులకు గతంలో అన్యాయం జరిగింది అని అనేక సందర్భాలలో అధికారులకు విజ్ఞప్తులు చేస్తున్నప్పటికీ వారి జీతాల పెంపుదలకు చర్యలు తీసుకోకపోవడం అన్యాయమని ఉన్నత విద్య చదివినటువంటి డీఈవోలు కేవలం 15 వేల రూపాయలకు ఉద్యోగం చేయడం ఎంత వరకు సమంజసం అధికారులే ఆలోచించాలి అని ఆయన పేర్కొన్నారు.అనంతరం యూనియన్ ప్రతినిధులు నేషనల్ హెల్త్ మిషన్ డైరెక్టర్ ఆర్వి కర్నల్ ని కలిసి ఈ ఉద్యోగుల సమస్యలపై విచారించి వీరి జీతాల పెంపుదలకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా వారిని కోరడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ స్పందిస్తూ జీవో నెంబర్ 60 ప్రకారం జీతం ఇచ్చే విధంగా ప్రభుత్వానికి ఫైల్ పంపిస్తానని యూనియన్ ప్రతినిధులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో ఎన్.హెచ్. ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ, రాజేష్,ఖన్నా,వర్కింగ్ ప్రెసిడెంట్ సారంగుల బాలసుబ్రమణ్యం, డాటా ఎంట్రీ ఆపరేటర్లు రాష్ట్ర నాయకులు బత్తుల రాఘవేంద్ర,అఖిల్ గౌడ్,వంగ స్వాతి,ప్రవీణ్,శ్రీదేవి,సౌజన్య, శ్రీకాంత్,ఇమ్రాన్,సౌమిత్రి,ప్రవీణ,సిద్దు, నాగార్జున,రాజశేఖర్,అనిత,కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.



# బొడ్రాయి,ముత్యాలమ్మ ప్రతిష్టలకు హాజరైన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామంలో జరుగుతున్నటువంటి బొడ్రాయి, ముత్యాలమ్మ ప్రతిష్టలకు బిఆర్ఎస్ చింతకాని మండల నాయకులతో కలిసి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ఈ కార్యక్రమంలో చింతకాని మండల పార్టీ అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య, మండల కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు,మాజీ వైస్ ఎంపీపీ గురజాల హనుమంతరావు వేమూరి ప్రసాద్, ప్రసాద్ తదితర పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.




# 'ఎన్ఎక్స్ పీ' సెమీ కండక్టర్స్ ప్రతినిధులతో మంత్రి శ్రీధర్ బాబు భేటీ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ :-

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేయబోతున్న ఏఐ సిటీలో భాగస్వామ్యం కావాలని 'ఎన్ ఎక్స్ పీ' సెమీ కండక్టర్స్ ప్రతినిధులను మంత్రి శ్రీధర్ బాబు కోరారు.మినిస్టర్ క్వార్టర్స్‌లో గురువారం 'ఎన్ ఎక్స్ పీ' సెమీ కండక్టర్స్ ప్రతినిధులతో మంత్రి శ్రీధర్ బాబు భేటీ అయ్యారు. సెమీ కండక్టర్స్ తయారీ పరిశ్రమల ఏర్పాటుకు తెలంగాణలో ఉన్న అనుకూలతలను ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులకు మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. 2030 నాటికి భారతదేశంలో సెమీ కండక్టర్ల పరిశ్రమ మార్కెట్ విలువ 100 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని తెలంగాణలో ఉన్న ప్రతిభావంతమైన మానవ వనరులను వినియోగించుకోవాలని కంపెనీ ప్రతినిధులను మంత్రి శ్రీధర్ బాబు కోరారు. స్కిల్ యూనివర్సిటీ నిర్వహణలో భాగస్వామ్యం కావడంతో పాటు, సెమీ కండక్టర్ల పరిశ్రమలకు అవసరమైన నైపుణ్య మానవ వనరులను తయారు చేయాలని కోరారు. సెమీ కండక్టర్స్ తయారీకి సంబంధించిన ఆర్ అండ్ డీ యూనిట్‌ను తెలంగాణలో ఏర్పాటు చేయాలన్నారు. హైదరాబాద్‌లోని స్టార్టప్‌లు, యూనివర్సిటీలు, పరిశోధనా సంస్థలతో కలిసి పని చేయాలన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడం ద్వారా తెలంగాణ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

# ఐ.యన్.టి.యు.సి అధ్యక్షులు గా కర్క నాగరాజు నియామకం

ప్రజా గొంతుక కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ ప్రాంతానికి చెందిన హెచ్.ఏ.ల్ పరిశ్రమలో కార్మికుడిగా పనిచేస్తున్న కర్క నాగరాజు ను కూకట్పల్లి నియోజకవర్గం ఐ.యన్.టి.యు.సి అధ్యక్షులు గా నియమించారు. నియామక పత్రాన్ని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ కర్క నాగరాజు కి అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... నియోజకవర్గం లో కార్మికుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, పి.జె.ఆర్ ను ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్తున్న యువ కార్మిక నాయకులు కర్కనాగరాజు కి పార్టీ తరపున, నా తరపున సహాయ సహకారాలు అందిస్తానని వారు పేర్కొన్నారు. కర్క నాగరాజు మాట్లాడుతూ..... నా పై నమ్మకం తో ఐ.యన్.టి.యు.సి కూకట్పల్లి నియోజకవర్గం అధ్యక్షులు గా నియమించిన బండి రమేష్ , జాతీయ ఐ.యన్.టి.యు.సి అధ్యక్షులు డాక్టర్ జి. సంజీవరెడ్డి, జాతీయ కార్యదర్శి ఆర్. ప్రకాష్ గౌడ్, మేడ్చల్ జిల్లా ఐ.యన్.టి.యు.సి అధ్యక్షులు కూన భరత్ గౌడ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.నియోజకవర్గం లో కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికై తన వంతు కృషి చేస్తానని తెలిపారు.నియోజకవర్గం లో ఐ.యన్.టి.యు.సి ని బలోపేతం చేస్తూ అందరి సహకారం తో ప్రభుత్వ పథకాలను ప్రజలకు, కార్మికులకు అందే విదంగా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమం లో మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్క పెంటయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పరెడ్డి,వైస్ చైర్మన్ ప్రకాష్, మాదిరెడ్డి యుగేందర్ రెడ్డి,సుధాకర్ రెడ్డి,అనిల్, అరుణ్కుమార్, హెచ్.ఏ.ల్ యూనియన్ నాయకులు సిబ్గ తుల్లాహ్, శ్రీకాంత్, వెంకటపతి,అబ్దుల్ షుకూర్, కృష్ణా, నాగార్జున, బాలరాజ్, అశోక్,తదితరులు పాల్గొన్నారు.



# డిసిసి కార్యదర్శి కర్లపూడి అప్పారావు ని పరామర్శించిన జవ్వాజి ఆనందరావు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

డిసిసి కార్యదర్శి కర్లపూడి అప్పారావు అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లో బైపస్ సర్జరీ చేయించుకుని డిశ్చార్జ్ అయి మధిర మండలం దెందుకూరు గ్రామం తన స్వగృహానికి చేరుకున్న సందర్భంగా జవ్వాజి ఆనందరావు మరియు వారి మిత్రబృందం వెళ్లి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో దోర్నాల వెంకట రవి ఆవుల గురుబ్రహ్మం జల్లేపల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో గాయపడ్డ బాధితులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది మెరుగైన చికిత్స అందించాలని ఎంజీఎం సూపరింటెంట్ తో ఫోన్లో మాట్లాడిన మాట్లాడిన ఎమ్మెల్యే దొంతి

సభ్యులు పెండెం రామానంద్ ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట



నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండలం కోనాపురం శివారు ప్రమాదవశాత్తు 40 మంది కూలీలతో వెళ్తున్న ట్రక్కు బోల్తా ఒకరు మృతి, ఇద్దరి పరిస్థితి విషమం పలువురికి గాయాలు. చెన్నారావుపేట మండలం జీడిగడ్డతండా నుండి నర్సంపేట మండలం ఇటుకాలపల్లి గ్రామానికి మిర్చి ఏరడానికి వెళుతుండగా జరిగిన ప్రమాదంలో గాయపడ్డ వారిని నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన, విషయాన్నీ తెలుసుకున్న నర్సంపేట స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘటన స్థలానికి చేరుకొని ఘటన స్థలాన్ని పరిశీలించి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి, ఘటన విషయాన్ని ఫోన్ ద్వారా నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి కీ వివరించగా హైదరాబాద్ లో ఉన్న శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి నర్సంపేట హాస్పటల్ సూపర్డెంట్ తోపాటు, వరంగల్ ఎంజీఎం సూపర్డెంట్ గార్లతో ఫోన్లో మాట్లాడం జరిగిందని పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ అన్నారు, ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ మాట్లాడుతూ ఘటనలో మృతి చెందిన భూక్య సుఖ్య కుటుంబానికి శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు, అదే విదంగా వరంగల్ ఎంజీఎం హాస్పటల్ లో తీవ్ర గాయలతో చికిత్స పొందుతున్న కూలీల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని వారికి తక్షణమే మెరుగైన వైద్య సేవలను అందించాలని కోరడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, మాజీ కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, %సూవీజ% డైరెక్టర్ అయూబ్, మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మసూద్ భాయ్, మైనార్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు డిష్ బాబా, మాజీ వార్డ్ మెంబర్లు గాజుల రమేష్, పేరం బాబురావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓర్సు సాంబయ్య, బీరం భరత్ రెడ్డి, బైరి మురళీ, పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శులు బిట్ల మనోహర్, జన్ను మురళీ, 5వ వార్డు అధ్యక్షులు పున్నం నరసింహారెడ్డి, 8వ వార్డు అధ్యక్షులు గీరగాని రమేష్, 9వ వార్డు అధ్యక్షులు పిన్నింటి కిరణ్ కుమార్ రెడ్డి, 13వ వార్డు అధ్యక్షులు కొల్లూరి రాజు, 16వ వార్డు అధ్యక్షులు భాణాల శ్రీనివాస్, 17వ వార్డు అధ్యక్షులు అప్పాల శ్రీకాంత్, 20వ వార్డు అధ్యక్షులు రామగొని శ్రీనివాస్, 5వ వార్డు వర్కింగ్ ప్రెసిడెంట్ కొప్పు అశోక్, భూసాని సుదర్శన్, కీసరి రాజీవ్, కీసరి రాజీవ్, దత్తు, తదితరులు పాల్గొన్నారు.




## వేసవి సెలవులుఎప్పటినుంచి అంటే?

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం ఎండలు ముదరడంతో ఒంటిపూట బడులు ఈ నెల 15 నుంచి ప్రారంభం.. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12:30 వరకుఏప్రిల్ 20 నుంచి వేసవి సెలవులుతెలంగాణలోఎండలు మండిపోతుండడంతో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఒంటిపూట బడులు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ నెల 15 నుంచే అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు ఒంటిపూట నిర్వహించాలని సూచించింది. ఈమేరకు స్కూల్ యాజమాన్యాలు, ప్రిన్సిపాల్స్ కు అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని స్కూళ్లు ఉదయం 8 గంటలకు ప్రారంభించి మధ్యాహ్నం 12:30 గంటలకు క్లోజ్ చేయాలని ఆదేశించింది.అదేవిధంగా, రాష్ట్రంలోని స్కూళ్లకు వచ్చే నెల (ఏప్రిల్) 20 నుంచి వేసవి సెలవులు ప్రకటిస్తూ బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 10వ తరగతి పరీక్షల నేపథ్యంలో పరీక్షా కేంద్రాలు ఉన్న స్కూళ్లు మధ్యాహ్నం పూట క్లాసులు నిర్వహించాలని ప్రభుత్వం సూచించింది. ఈమేరకు పాఠశాలల్లో ఏర్పాట్లు చేసుకోవాలంటూ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేసింది.

# .పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.

కలెక్టర్ బి. యం.సంతోష్ కుమార్, గద్వాల జిల్లా ప్రతినిధి 6 మార్చి ( ప్రజా గొంతుక):




సాంప్రదాయ చేతివృత్తుల వారు ఆర్థికంగా మరింత స్థిరపడేందుకు రూపొందించిన పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ సూచించారు.గురువారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్‌లో పీఎం విశ్వకర్మ పథకంపై ఒక రోజు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంతరించిపోతున్న చేతి, కుల వృత్తుల వారికి చేదోడుగా ఉండాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం పీఎం విశ్వకర్మ పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని అన్నారు. కులవృత్తులపై ఆధారపడి జీవించే వారిలో సామర్థ్యాన్ని పెంచి, నైపుణ్యాభివృద్ధి ద్వారా ఉత్పాదకత, నాణ్యత, ఉత్పత్తులను మెరుగుపరచి, ఆర్థికంగా చేయూతనిస్తూ జీవనోపాధిని అభివృద్ధి చేయడమే ఈ పథకం లక్ష్యమని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, కంసాలి, చాకలి, మంగలి, ఉప్పరి, ఎరుకల, దర్జీ తదితర 18 కుల వృత్తుల వారికి సూక్ష్మ, చిన్న, మధ్యతరహా వ్యాపారాల ద్వారా ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు శిక్షణతో పాటు రుణాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు.ఈ పథకంలో చేరడం ద్వారా విశ్వకర్మ సర్టిఫికెట్, ఐడి కార్డుతో పాటు నైపుణ్యాభివృద్ధి శిక్షణ, టూల్ కిట్లు, రుణ సదుపాయం, డిజిటల్ లావాదేవీల ప్రోత్సాహం, మార్కెటింగ్‌కు మద్దతు లభిస్తుందని తెలిపారు.18 సంవత్సరాలు పైబడిన కుటుంబంలో ఒకరు మాత్రమే అర్హులని, ఎలాంటి విద్యార్హత లేకున్నా పేరు నమోదు చేసుకోవచ్చని, కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగి ఉండరాదని అన్నారు. విశ్వకర్మగా పేరు నమోదు కొరకు సమీపంలోని కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా ఆన్ లైన్‌లో రేషన్ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్, మొబైల్ నెంబరుతో రిజిస్టర్ చేసుకోవాలని, ఈ దరఖాస్తులనుగ్రామపంచాయతీ స్క్రీనింగ్ చేసి జిల్లా స్థాయి అమలు కమిటీకి పంపుతుందని తెలిపారు. ఎంపికైన వారికి రెండు రకాలుగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ప్రాథమిక నైపుణ్యం ద్వారా 5 నుంచి 7 రోజులు, అధునాతన నైపుణ్యానికి 15 రోజులు శిక్షణ అందిస్తూ శిక్షణ కాలంలో ప్రతి రోజు రూ. 500 భృతి ఇవ్వడంతో పాటు శిక్షణ అనంతరం 15 వేల రూపాయల విలువైన టూల్ కిట్లు, ధ్రువీకరణ పత్రం అందజేయడం జరుగుతుందని తెలిపారు. రెండు విడతలుగా మొత్తం 3 లక్షల రూపాయల బంక్ రుణం అందించనున్నట్లు తెలిపారు. మొదటి విడతలో ఒక లక్ష, రెండో విడతలో రూ.2 లక్షల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. అర్హులైన వారికి రుణాలు మంజూరు చేయడంలో బ్యాంకర్లు సహకరించాలని పేర్కొన్నారు.ఈ రుణానికి సంబంధించిన ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి రామలింగేశ్వర్ గౌడ్, మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్ప్రైజెస్ ఏడి శివ రామ్ ప్రసాద్, ఢిల్లీ ప్రతినిధి సంజీవ్ కుమార్ సైని, ఇంచార్జ్ డి.పి.ఓ నాగేంద్రం, ఎల్డియం అయ్యప్ప రెడ్డి , ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమేష్ బాబు,చేనేత మరియు జౌళి శాఖ ఎ.డి గోవిందయ్య తదితరులు పాల్గొన్నారు.



## సీఎం గాలి మాటలకు సమాధానం చెప్పాలా..?

బీజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ శ్రీనివాస్ సోలంకి
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ :-

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి గాలి మాటలకు సమాధానం చెప్పాలా అని బీజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ శ్రీనివాస్ సోలంకి ప్రశ్నించారు. హైదరాబాద్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు."సీఎం గాలి మాటలకు సమాధానం, సంజాయిషీ ఇవ్వాల్సిన అవసరం లేదు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్‌రెడ్డి కేంద్ర మంత్రి, బీజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి పై ఇష్టమొచ్చినట్లు మాట్లాడారు. ఆ ఆరోపణలకు ప్రజలే సరైన సమాధానం ఇచ్చారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రజా తీర్పు.. కాంగ్రెస్ పాలనకు చెంపపెట్టులాంటిది.ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేర్చాలి. రైతులకు ఎకరాకు రూ.15 వేలు, యువతకు నిరుద్యోగ భృతి, ఆడబిడ్డలకు నెలకు రూ.2,500, దళితులకు రూ.12 లక్షలు, ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తామని ఆ పార్టీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతున్నామని అన్నారు. జీవో 317 కారణంగా ఇబ్బందులు పడుతున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి" అని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ శ్రీనివాస్ సోలంకి డిమాండ్ చేశారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన పంచాయతీ కార్యదర్శి. పూల రాజేశ్వరి

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి మంద అశోక్



బోనకల్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులను గ్రామ కార్యదర్శి పూల రాజేశ్వరి మరియు మండల అధికారులు ఏపీవో బసోజు కృష్ణకుమారి తదితరులు జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏపీవో మాట్లాడుతూ ఎండలు పెరుగుతున్న దృష్ట్యా ప్రతి ఒక్కరూ ఉదయం 6 గంటల నుండి 11 గంటల లోపులో ఇంటికి వచ్చే ఏర్పాటు చేసుకోవాలని. ప్రతి ఒక్కరు ప్రభుత్వం నిర్దేశించినటువంటి పనులు కొలతలు ప్రకారం చేసి పూర్తిస్థాయిలో డబ్బులు పొందాలని. ఎండలు పెరుగుతున్న దృష్ట్యా పని ప్రదేశంలో తప్పనిసరిగా మంచినీరు ఫస్ట్ ఎయిడ్ బాక్స్ మరియు టెంట్ ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే ప్రతి ఒక్కరు పనికొచ్చేటప్పుడు తమ పనిముట్లను తామే వెంట తెచ్చుకోవాలని. పనిముట్లు లేకుండా వచ్చి టైంపాస్ చేసే వారికి హాజరు వేయవద్దని ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో కృష్ణకుమారి బస్సు ఓజు, ఈసీ సత్యనారాయణ, టైపిస్ట్ తిరుపతిరావు, ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.



## గుండ్లపల్లి లో ఆర్థిక సహాయం చేసిన చింతల వెంకటరామిరెడ్డి.

**శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,మార్చ్ 6 :**

మెదక్ జిల్లా.శివంపేట్ మండలం, గుండ్లపల్లి గ్రామం కు చెందిన ఉప్పు నూతుల రామ గౌడ్ అకస్మాత్తుగా మరణించడం జరిగింది ఈ విషయం గ్రామస్తులు ద్వారా తెలుసుకున్న ప్రజల ఆపద్బాంధవుడు శివంపేట్ మండల్ పాక్స్ చైర్మన్ చింతల వెంకటరామ్ రెడ్డి వారి కుటుంబానికి తన సొంత డబ్బులు అక్షరాల 5000 రూపాలు ఆర్థిక సహాయం తన చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు షఫీయోద్దీన్ , గొర్రె సత్య నారాయణ రెడ్డి , ఎలకంటి వినోద్ ఉప్పు నూతులు దత్తు గౌడ్, తా ల కృష్ణ గౌడ్, ఉప్పు నూతుల శివ కుమార్ గౌడ్,గడ్డం సతీష్,మోహిన్ యొద్దీన్ గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ తాటి కిష్టయ్య , బాదారి శ్రీనివాస్ రెడ్డి , ఉప్పు నూతుల సత్య నారాయణ గౌడ్ , ఎల్కంటి లక్సయ్య , వత్తూరు సత్య నారాయణ,, గ్రామ ప్రజలు గ్రామ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## విలేఖరి శ్రీనివాస్ వారి కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొన్న బి అర్ ఎస్ పార్టీ యువ నాయకులు ఎద్దుల సాయినాథ్

ప్రజా గొంతుక పెబ్బేరు:

పెబ్బేరు కేంద్రంలోని సహారా ఫంక్షనల్ హాలులో జరిగిన విలేకర్ శ్రీనివాస్ వారి కుమార్తె వివాహనికి హాజరైన బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు ఎద్దుల సాయినాథ్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు అఖిల్, చారి ఉన్నారు.



# మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే కోటా లో ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వాలి

ప్రజా గొంతుక మార్చి 6 డివిజన్ ప్రతినిధి సిరం దాసు
వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ



కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడైన మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని గిరిజన సంక్షేమ సంఘం నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంగోత్ మోహన్ నాయక్ తెలిపారు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం లంబాడి సామాజిక వర్గానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు స్వరాష్ట్రం కోసం అహర్నిశలు కృషిచేసి తెలంగాణ ప్రజల కోసం అహర్నిశలు కృషి చేసినటువంటి వ్యక్తికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ పదవీ బాధ్యతలు ఇచ్చి వారి గౌరవానికి తోడ్పడాలని తెలిపారు గురువారం నిర్వహించిన విలేకరులు సమావేశంలో ఆయనే తెలిపారు లంబాడి సామాజిక వర్గంలో ఆయనను మించిన నాయకుడు మరొకరు లేరని ఆయన తెలంగాణ ఉద్యమం కోసం కృషి చేశారని అదేవిధంగా ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అహర్నిశలు కృషి చేశారని గతంలోనూ ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో కాన్షిరామ్ కలిసి అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారు ఎప్పుడు ఉద్యమాల్లో ఉండే వ్యక్తికి ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఉంటే మా గిరిజనుల బతుకులు కూడా మారవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు రాములు నాయక్ మూడు సంవత్సరాల ఎమ్మెల్సీ పదవీకాలం ఉండంగానే పదవిని సైతం త్యాగం చేసి బిఆర్ఎస్ పార్టీలో కుటుంబ పాలనకు , వ్యతిరేకంగా పోరాటం చేసి పార్టీని వదిలి కాంగ్రెస్ పార్టీలో చేరినారు అలాంటి డైనమిక్ లీడర్ అలాంటి ధైర్యవంతుడు గిరిజనులకు ఎంతైనా అవసరం అలాగే కాంగ్రెస్ పార్టీకి కూడా అవసరమని భావిస్తూ ఇలాంటి వారికి పదవిని ఇచ్చి సత్కరించాలని ప్రభుత్వానికి లంబాడీల,బంజారాల తరఫున యువకులు మేధావులు మహిళలు అందరి తరఫున ప్రత్యేకంగా కోరుకుంటున్నారు

# 33/11 కేవీ సబ్ స్టేషన్ లో సపరేట్ ఫీడర్

డీఈఈ సౌమ్య నాయక్
ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట మార్చి 06 :



హనుమకొండ జిల్లా శాయంపేట మండలం ప్రగతి సింగారం గ్రామంలోని సబ్ స్టేషన్ లో 33/11 కె.వి ఫీడర్ ను ప్రగతి సింగారం మరియు కాట్రపల్లి గ్రామాలకు వేసవి కాలంలో భాగంగా కరెంటును ఆయా గ్రామాలకు సపరేటు ఫీడర్ లను లైన్ చేయడం జరిగిందని అలాగే ప్రగతి సింగారం గ్రామానికి కొత్త బ్రేకర్ ఛార్జ్ చేయడం జరిగిందని డిఈఈ సౌమ్య నాయక్ తెలిపారు అనంతరం డి ఈ ఈ పాటు ఏడిఈ దేవేందర్ నాయక్, ఏఈ చందులాల్ మరియు సబ్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపిన మీడియా ప్రతినిధులు

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట మార్చి 06 :



హనుమకొండ జిల్లా పిఆర్టియు ప్రధాన కార్యదర్శి పలీత అరుణ-శ్రీహరి కుమారుడు శ్రీరాజ్-సాయిప్రియ ల వివాహం వివాహం వజ్ర గార్డెన్స్ లో గురువారం పెళ్లి వేడుకలకు తెలంగాణ ఆన్లైన్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి డీమ్ భాయ్ సీఈవో వేముల సదానందం, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ పూర్ అధ్యక్షులు వరంగల్ వాయిస్ ఎడిటర్ గడ్డం కేశవమూర్తి, టియుడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు వల్లాల వెంకటరమణ తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.



# నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్

ప్రజా గొంతుక న్యూస్ మార్చ్ 6 కొండమల్లేపల్లి

పిఏ పల్లి మాజీ వైస్ ఎంపీపీ కేతావత్ శశికళ – గాసిరాం నాయక్ గారి నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని,ఇంటి యజమాని గాసిరాం నాయక్ గారికి శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్ధన్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు ఎల్లయ్య యాదవ్,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోడియా నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తెర సత్యం రెడ్డి,ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# నూతన వధూవరులను ఆశీర్వదించిన చందుపట్ల కీర్తిరెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట మార్చి 06 :

హనుమకొండ జిల్లా శాయంపేట మండలం నర్సింహులపల్లి గ్రామానికి చెందిన గడ్డం మల్లయ్య కుమారుడు నాగరాజ్-నాగ శృతిల వివాహానికి బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వారితో పాటు శాయంపేట మండల బిజెపి అధ్యక్షులు నరహరిశెట్టి రామకృష్ణ నాయకులు సుమన్, ఎర్ర రాజేష్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# పుష్పాలంకరణ వేడుకకు హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

మధిర మున్సిపాలిటీ అంబరు పేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్నాటి శ్రీనివాసరావు కుమార్తె మణికంఠేశ్వరి – ఉపేంద్ర దంపతుల కుమార్తె చిరంజీవి హేమమాలిని పుష్పాలంకరణ వేడుకకు హాజరై చిరంజీవిని ఆశీర్వదించిన మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు కర్నాటి సురేష్ తదితరులు.



# జర్మనీ పర్యటన ముగించుకొని మన రాష్ట్రానికి తిరిగి వస్తున్న కడారి పద్మ జంగయ్య యాదవ్ దంపతులకు శుభాకాంక్షలు

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ సర్పంచ్ తుమ్మలూరు మహేశ్వరం కడారి పద్మ జంగయ్య యాదవ్
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్):







రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామానికి చెందిన కడారి పద్మ జంగయ్య యాదవ్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ సర్పంచ్ తుమ్మలూరు... జర్మనీ పర్యటన ముగించుకొని నేడు అనగా మార్చి 7 2025 రోజున మన దేశానికి తిరిగి వస్తున్న సందర్భంగా... శుభాకాంక్షలు తెలియజేస్తూ..... కాసుల సురేష్ మాజీ సర్పంచ్ సిరిగిరిపురం కొండ రఘుపతి గౌడ్ మాజీ సర్పంచ్ చిన్న తుప్పర గోల్కొండ రఘువీర్ (టిల్లు)బిజెపి మహేశ్వరం మండల కార్యదర్శి తుమ్మలూరు మారేమోని శ్రీరాములు యాదవ్ బిజెపి మహేశ్వరం మండల ఉపాధ్యక్షులు మహబత్ నగర్ పేద బడుగు బలహీన వర్గాల ఆశా కిరణం అన్నా అంటే నేనున్నా అంటూ ఎల్లప్పుడూ ముందుకు వచ్చే.... నాయకుడు కడారి పద్మ జంగయ్య యాదవ్ దంపతులకు మన రాష్ట్రానికి తిరిగి వస్తున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము

# ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

లబ్ధిదారురాలికి పీఎంజేజేబివై చెక్కు అందజేత. రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు.
కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):




వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని ఎస్బిఐ సమీపంలో గల పల్లె సమగ్ర సేవా కేంద్రంలో నిర్వాహకురాలు గుడాల సునీత వారి సెంటర్ దగ్గర ఇటీవల ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన పథకం 430/- రూపాయల స్కీమ్ కట్టిన కొమ్ము విష్ణు మరణించినారు.బాధితుని భార్య కొమ్ము పద్మ నామినిగా ఉన్నది కావున 2 లక్షల రూపాయల చెక్కును బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు, ఎస్బిఐ ఫీల్డ్ ఆఫీసర్ మదన్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా అందించినారు.ఈ సందర్భంగా కరణం ప్రహ్లాద్ రావు,టెలికం అడ్వైజర్ కమిటీ మెంబర్ గణపురం వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కల్పిస్తున్న జీవనజ్యోతి,జీవన సురక్ష ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ కాటన్ పల్లి అంజిలయ్య, దిశ అడ్వైజర్ కమిటీ మెంబర్ డాక్టర్ జానకిరామ్ చౌహాన్,జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్,మండల పార్టీ అధ్యక్షులు గుడాల వెంకటేష్, తుప్పలి వెంకట్ రాములు, బురకొండ అంజిలయ్య,బాలకృష్ణ, తిరుమలాపూర్ నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నిమ్మల శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలు

సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు పంత%శీ%గి వీరస్వామి గౌడ్
ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



తెలంగాణ మలి దశ ఉద్యమ నాయకులు, సూర్యాపేట జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలను గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పంతంగి వీరస్వామి గౌడ్ సూర్యాపేట రియల్ ఎస్టేట్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కేకును కట్ చేసి నిమ్మల శ్రీనివాస్ గౌడ్ ని శాలువతో సన్మానించి స్వీట్లు పంచి పెట్టారు. ఈ సందర్భంగా పంతంగి వీరస్వామి గౌడ్ విలేకరులతో మాట్లాడుతూ నిమ్మల శ్రీనివాస్ గౌడ్ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమంలో సూర్యాపేట జిల్లాలో కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. మచ్చలేని నాయకుడుగా సూర్యాపేట జిల్లాలో ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందని చెప్పారు. మంత్రి జగదీష్ రెడ్డి సహకారంతో సూర్యాపేట జిల్లా మాజీ గ్రంథాలయం సంస్థ చైర్మన్ గా బాధ్యతలు నిర్వహించడం తో పాటు టిఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి కృషి చేసిన నాయకుడు అని కొనియాడారు. భవిష్యత్తులో కూడా శ్రీనివాస్ గౌడ్ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. ఇప్పటికే రియల్ ఎస్టేట్ వ్యాపార రంగం అసోసియేషన్ సంఘానికి జిల్లా గౌరవ అధ్యక్షుడిగా ఆటో యూనియన్, ఎన్నో కార్మిక రంగాల సంఘాలకు గౌరవ అధ్యక్షుడిగా ఉంటూ కార్మికుల హక్కుల కోసం నిరంతరం పరితపిస్తున్న వ్యక్తి శ్రీనివాస్ గౌడ్ అని కొనియాడారు. ఎంతో మంది యువకులను తెలంగాణ ఉద్యమంలో మమేకం చేసి ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడిన గొప్ప నాయకుడు శ్రీనివాస్ గౌడ్ అని చెప్పారు. శ్రీనివాస్ గౌడ్ నివాసంలో ఆయనను తన రియల్ ఎస్టేట్ సభ్యులతో కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా లైన్స్ క్లబ్ సర్వీస్ చైర్మన్ కుమ్మరి కుంట్ల లింగయ్య సూర్యాపేట పట్టణ రియల్ ఎస్టేట్ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్ రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి,జిల్లా గౌరవ అధ్యక్షులు దేవత్ కిషన్ నాయక్, జిల్లా కోశాధికారి పాల సైదులు, పట్టేటి కిరణ్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్, జిల్లా సహాయ కార్యదర్శి ఎలుగూరీ రమా కిరణ్, ఆకుల మారయ్య గౌడ్ అయితే గాని మల్లయ్య గౌడ్ ఖమ్మంపాటి అంజయ్య గౌడ్ సారగండ్ల కోటేష్ బిల్డర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు జానయ్య, అమరవాది శ్రావణ్,నిమ్మల శ్రీకాంత్, ఎరుకల సైదులు,బోమ్మగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




# నూతన వధూవరులను ఆశీర్వదించిన గోపాల్ రెడ్డి ...

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..

నల్గొండ జిల్లా చండూర్ పురపాలక పరిధిలోని భవాని ఫంక్షన్ హాల్ లో పాశం దశరథ రెడ్డి కుమారుడు విశ్వేశ్వర్ రెడ్డి -అశ్విని వివాహ మహోత్సవం జరిగింది ఈ వివాహ మహోత్సవానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాశం అలివేలమ్మ గోపాల్ రెడ్డి, మంద పుష్పలత ,పాశం సత్తిరెడ్డి ,నరసింహారెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

# వివాహ మహోత్సవంలో పాల్గొన్న గోపాల్ రెడ్డి..

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..




గుర్రంపోడు మండలం చింతగూడెం గ్రామపంచాయతీకి చెందిన మాజీ వార్డ్ మెంబర్ సన్నాయిల వెంకటయ్య గారి కుమారుని వివాహ మహోత్సవానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో అమరవాది ఇస్తారి బోడ సురేష్ రమేష్ గుండెబోయిన జనార్ధన్ మహేష్ తదితరులు పాల్గొన్నారు

# ఏసీబీ అధికారులకు చిక్కిన విద్యుత్ ఏడి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ విద్యుత్ ఏడి కార్యాలయం పై ఏసీబీ అధికారుల రైడ్.మల్కాపురం లోని ఓ కంపెనీ యాజమాన్యం నుండి సోలార్ ప్రాజెక్టు కోసం 70 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ అధికారులు.



# గ్రాఫికో ఇంటీరియలు షాప్ ప్రారంభోత్సవం

ప్రారంభించిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి కృపాకర్
ప్రజా గొంతుక న్యూస్,(మార్చి6) సూర్యాపేట

పట్టణంలోని 60 ఫీట్ల రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రాఫికో ఇంటీరియర్ షాపును బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి కృపాకర్ ఘనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఈ అదునాతన యుగంలో ప్రపంచమంతా అత్యంత స్పీడుగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో పట్టణాల్లో గృహాలను అందంగా వారికి తగ్గట్టుగా పలు రకాల వసతులతో గృహంలో కిచెన్ లో గాని ఇతర రూమ్స్, హాస్పిటల్స్, షాపింగ్, పార్టీషియన్స్ తో పాటు గృహపకరణాలు వాడుతున్నారు ఎక్కడో హైదరాబాద్ తదితర ప్రాంతాలకు వెళ్లకుండా సూర్యాపేట పట్టణంలోని ఇలాంటి షాపులు నిర్వహించడం సూర్యాపేట పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు శుభ పరిణామం అన్నారు ఈ షాపులు ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షాప్ నిర్వాహకులు షేక్ రఫీ, మీలా వంశీ, జూలకంటి నాగరాజు, బజ్జూరి శ్రీనివాస్, బెజగం ఫణి, యామా సంతోష్, బికుమల కృష్ణ, కుక్కడపు బిక్షం, కళ్యాణ్, తండు వేణు, తుంగతుర్తి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ మహా ధర్నా లో రైతాంగంరాజకీయాలకు అతీతంగా పాల్గొనాలి

అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుర్రం అచ్చయ్య పిలుపు....
ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు





చింతకాని మండలం సీతంపేట గ్రామంలో ఐక్య రైతు సంఘం సభ్యత చేర్పింపు కార్యక్రమం లో భాగంగా జరిగిన సభలో గుర్రం అచ్చయ్య మాట్లాడుతూ మన రైతాంగం సంఘటితంగా రాజకీయాలకు అతీతంగా మన హక్కుల కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు రైతాంగానికి ప్రభుత్వాలు కనీస మద్దతు ధర ప్రకటించి దానికి చట్టబద్ధత కల్పించాలని ఢిల్లీలో రైతాంగం రాజీలేని పోరాటం చేస్తుంది ఆ పోరాటానికి మద్దతుగా మార్చి 10న హైదరాబాదులో పక్కా మోర్చా పేరుతో మహాధర్నాను నిర్వహిస్తుంది ఈ ధర్నాలు రైతాంగం పాల్గొనాలని పిలిపించారు నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మూడు రైతు వ్యతిరేక నల్ల చట్టాలను సుదీర్ఘ పోరాటాలతో త్యాగంతో రైతాంగం ఆ దుర్మార్గపు చట్టాలను రద్దు చేసుకున్నారని కానీ కార్పొరేట్ సేవలో మునిగితేలుతున్న నరేంద్ర మోడీ దొడ్డిదారిన ఆ నల్ల చట్టాలను అమలు చేయటానికి ఆ చట్టాల ద్వారా మన వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ దోపిడి వర్గాలకు కట్టబెట్టడానికి మరో సాయి దాని సిద్ధం చేసి ఈరోజు దొడ్డి దారిన అమలు చేయటానికి కోరుకుంటున్నాడు నరేంద్ర మోడీ రైతాంగ వ్యతిరేక కుట్రలను రైతాంగం అర్థం చేసుకొని సంఘటన సంఘటితంగా పోరావాలని పిలుపునిచ్చారు ఇంకా ఐక్య రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మలేదు నాగేశ్వరరావు మాట్లాడుతూ వాళ్ళ రైతాంగం మార్కెట్ దోపిడీకి గురవుతున్నదని మార్కెట్లో మన రైతులకు జరుగుతున్న అన్యాయాలపై వ్యాపారస్తులు సిండికేట్ అయి ధర తగ్గిస్తున్నటువంటి విషయాలపై వారి మోసాలను ఎప్పటికప్పుడు తెలుసుకొని చైతన్యవంతంగా వాటిని తిప్పి కొట్టాలని కోరినారు ఐక్య రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆవుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన ఏ హామీని సక్రమంగా అమలు చేయలేదని రైతాంగానికి ఇచ్చిన వాగ్దానాలు అన్నింటిని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇంకా ఈ సభలో అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా కార్యదర్శి కోలేటి నాగేశ్వరరావు తో పాటు సీతంపేటకు చెందిన వందలాది రైతులు పాల్గొన్నారు ఈ సభ రైతు నాయకులు పోలూరి మోహన్రావు అధ్యక్షతన జరిగినది.

# అన్ని కుల సంఘాలను నమ్మించి మోసం చేసిన సబితా ఇంద్రారెడ్డి - శ్రీరాములు అందెల

శంకుస్థాపనలు చేసి చేతులు దులుపుకోవడం సరికాదు – శ్రీరాములు అందెల
ప్రజల పక్షాన పోరాడాల్సిన బాధ్యత సబితా ఇంద్రారెడ్డికి లేదా – శ్రీరాములు అందెల
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):



మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని జెన్నాయిగూడ గ్రామంలో అప్పటి మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి రావిర్యాల గ్రామానికి సంబంధించిన రెడ్డి, పద్మశాలి, నాయీ బ్రాహ్మణ, యాదవ, గంగ పుత్రులు తదితర కులాలకు ఒకే ప్రదేశంలో భవనాల నిర్మాణాలకు ప్రభుత్వ స్థలాన్ని కేటాయించి అదే భూమిలో భవన నిర్మాణాల కొరకు శంకుస్థాపన చేసి అన్ని కుల సంఘాలను నమ్మించి ఓట్లతో ఎన్నికల్లో గెలుపొందారు తీరా ఇప్పుడు చూస్తే అదే భూమిలో ఈరోజు లెన్స్ కార్ట్ పరిశ్రమ నిర్మాణం కొరకు మంత్రి శ్రీధర్ బాబు భూమి పూజ చేయడం ఏంటని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని ప్రశ్నించారు. సబితా ఇంద్రారెడ్డి అవగాహన లోపం వల్ల నియోజకవర్గంలోని అన్ని కుల సంఘాలు తన హామీలను నమ్మి మోసపోయారని అన్నారు. ఇచ్చిన హామీ మేరకు అన్ని కుల సంఘాల పక్షాన పోరాడాల్సిన బాధ్యత సబితా ఇంద్రారెడ్డికి లేదా అని ప్రశ్నించారు. మహేశ్వరం నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాలలో సబితా ఇంద్రారెడ్డి అన్ని కుల సంఘాలను నమ్మించి మోసం చేశారని మండిపడ్డారు. సబితా ఇంద్రారెడ్డి మంత్రిగా ఉన్న సమయంలోనే అన్ని కుల సంఘాలకు స్థలాలు కేటాయిస్తూ పట్టాలు ఇచ్చినట్లయితే ఇవాళ ఈ పరిస్థితి వచ్చేది కాదని అన్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ భూముల సర్వేలు చేసి వాటి లెక్క ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. సబితా ఇంద్రారెడ్డి కుల సంఘాలకు ఇచ్చిన హామీలన్నీ వెంటనే నెరవేర్చాలని లేనియెడల అన్ని కుల సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

# స్థానికులకే ఉపాధి, ఉద్యోగాలు: మంత్రి శ్రీధర్ బాబు

ఫోర్త్ సిటీ నిర్మాణం కోసం కేఎల్ఆర్ కృషి డీసీపీ,లెన్స్ కార్ట్ నిర్మాణాలకు భూమి పూజ
భూనిర్వాసితుల రుణం తీర్చుకుంటాం: కెఎల్ఆర్ ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్):





ఫోర్త్ సిటీతో పాటు మహేశ్వరం నియోజకవర్గంలో వచ్చే ప్రతీ పరిశ్రమలో స్థానికులకే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఎక్కువగా కల్పిస్తామని రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి, ఐటీ శాఖామాత్యులు శ్రీధర్ బాబు అన్నారు.మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో డీసీపీ కార్యాలయం, లెన్స్ కార్ట్ పరిశ్రమ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం మహేశ్వరం, కందుకూరు మండలాల్లో రూ. 12 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... లెన్స్ కార్ట్ పరిశ్రమ ఏర్పాటుకు 52 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించిందన్నారు.రూ.1500 కోట్ల పెట్టుబడితో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో నిర్మించే కళ్ల అద్దాల పరిశ్రమలో 1500మందికి ఉద్యోగాలు వస్తాయని మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు.భూములిచ్చిన రైతన్నలకు ఫ్లాట్లు, పరిహారం, ఉద్యోగాలు ఇచ్చి న్యాయం చేస్తామని ఐటీ మంత్రి హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... 20 ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్న ఇక్కడి రైతులకు తప్పకుండా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. లెన్స్ కార్ట్ పరిశ్రమతో మహేశ్వరం నియోజకవర్గం బ్రాండ్ ఇమేజ్ మరింత పెరగనుందని తెలిపారు.తాను చెప్పగానే పలు అభివృద్ధి కార్యక్రమాలకు వచ్చిన మంత్రి శ్రీధర్ బాబు సహా ఉన్నతాధికారులు, పరిశ్రమల నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు లక్ష్మారెడ్డిఈకార్యక్రమంలో ప్రభుత్వ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి సహా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నీటి సరఫరా లేకుండానే బిల్లులు

బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కి వినతి పత్రం %-% జేనిగే కొమురయ్య కాలనీలో నీటి సమస్య

ప్రజాగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):




మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 18వ డివిజన్ జనగే కొమురయ్య కాలనీలో గత ఆరు నెలలుగా తాగునీటి సమస్య తీవ్రంగా నెలకొని ఉంది. ఈ సమస్యను పరిష్కరించాలనీ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి నేతృత్వంలో కాలనీవాసులు మున్సిపల్ కమిషనర్ సరస్వతికి వినతి పత్రం అందజేశారు.కాలనీలో తాగునీటి సరఫరా అందకుండా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వాటర్ డిపార్ట్మెంట్ అధికారులకు పలు మార్లు ఫిర్యాదు చేసినప్పటికీ, వారు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారు.పైగా, సమస్య తమ పరిధిలోకి రాదని, మున్సిపల్ కమిషనర్‌ను సంప్రదించాలని వాటర్ డిపార్ట్మెంట్ అధికారులు సమాధానం చెప్తున్నారు. నీటి సరఫరా లేకుండానే బిల్లులు:అత్యాశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, కాలనీలో నీటి సరఫరా అందించకుండానే ఒక్కో ఇంటికి ?17,000 చొప్పున వాటర్ బిల్లులు జారీ చేయడం జరిగింది.తగిన నీటి వసతి లేకుండా ప్రజలను ఇలా బిల్లుల భారంతో వేధించడం అన్యాయమని రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలనీవాసుల సమస్యను గమనించిన కమిషనర్ రెండు రోజుల్లో తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి స్పందిస్తూ, “రెండు రోజులు కాదు, వారం రోజులు సమయం తీసుకోండి. కానీ ఈ సమస్య శాశ్వత పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలి” అని కోరారు.ప్రజల డిమాండ్:నీటి సరఫరా చేయకుండా జారీ చేసిన బిల్లులను వెంటనే రద్దు చేయాలి.కాలనీవాసులకు తక్షణమే తాగునీటి సరఫరా కల్పించాలి.సంబంధిత అధికారులపై చర్యలు తీసుకొని, ఇలాంటి అన్యాయ నిర్ణయాలు మళ్లీ జరగకుండా చూడాలి.త్వరలోనే సరైన చర్యలు చేపట్టకపోతే, ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ప్రజలు హెచ్చరించారు.ప్రభుత్వ యంత్రాంగం ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని తక్షణమే చర్యలు తీసుకోవాలని బడంగ్పేట్ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఎమ్మెల్యే కడియం శ్రీహరి రాజీనామా చేయాలి

ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:



ధర్మసాగర్ బిఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య అన్నారు గురువారం ధర్మసాగర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో చేరినాని చెప్పకుండా బి ఆర్ ఎస్ పార్టీకి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయకుండా ప్రజాస్వామ్యంలో అపహాస్యం చేస్తూ నైతిక విలువలను పట్టించుకోకుండా రాజ్యాంగానికి తలగతలు ఇస్తూ ఈరోజు అభివృద్ధి ఏమి చేయకుండానే గ్లోబెల్స్ ప్రచారం చేస్తూ ఈరోజు వరకు ఘనపూర్ నియోజకవర్గానికి ఒక్క పైసా పని తీసుకురాలేదు తట్ట మట్టి తీయలేదు బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పనులే ఇంకా నత్త నడక నడుస్తూ ఉన్నాయి ఆ పనులు చేసిన దానికే బిల్లులు ఇవ్వకుండా పర్సంటేజీల కోసం ఏగబడ్డారు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దలు మొన్న సుప్రీం కోర్టు హెచ్చరికతో కడియం శ్రీహరి కి ఎలక్షన్ల భయం పట్టుకున్నది తప్పకుండా ఎలక్షన్స్ వస్తాయి ఓడిపోతా అనే భయంతోనే 800 కోట్ల రూపాయలు తీసుకు వస్తాను అని చెప్పేసి గ్లోబెల్స్ ప్రచారం చేస్తా ఉన్నాడు

# సొంత డబ్బుతో వంటశాల నిర్మాణం

ప్రజా గొంతుక న్యూస్/లింగాలఘణపురం



పూర్వ విద్యార్థుల ఐక్య వేదిక లింగాలఘణపురం ఆధ్వర్యంలో ప్రైమరీ స్కూల్ ఆవరణలో వంటశాల ఆర్9 ఓవర్సీస్ హైదరాబాద్ అధినేత ప్యాట రవి ప్రారంభించారు.పాఠశాలలో చదువుకున్న దాత ప్యాట రవి, తల్లిదండ్రులు పద్మ, బిక్షపతి రిబ్బన్ కట్ చేసి వంట గది ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి సభాధ్యక్షురాలు ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ మార్తా టీచర్ హాజరయ్యారు.వంట గది నిర్మాణ దాత ఆర్9 ఓవర్సీస్ అధినేత ప్యాట రవి మాట్లాడుతూ నేను చదువుకున్న స్కూల్ కు వంట గది నిర్మించడం చాలా గర్వంగా ఉందన్నారు. విద్యార్థులకు అన్ని సౌకర్యాలు ఉన్నప్పుడే బాగా చదువుకోగలరని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన తల్లిదండ్రులకు,పూర్వ విద్యార్థుల ఐక్యవేదిక ప్రతినిధులకు అంబేద్కర్ యువజన సంఘం నాయకులకు గ్రామస్థులకు ధన్యవాదాలు తెలిపారు. భవిషత్తులో గ్రామస్థుల సహకారంతో మరెన్నో సహాయక కార్యాక్రమాలు చేపడుతనన్నారు. ప్రభుత్వాలు , ఉన్నతమైన స్థానంలో ఉన్న ప్రతి ఒక్కరు విద్యారంగంపై ప్రత్యేకమైన శ్రద్ధ చూపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో విష్ణుమూర్తి ,హై స్కూల్ హెడ్ మాస్టర్ మల్లికార్జున్, పేరెంట్ కమిటీ చైర్మన్ ప్యాట సరిత, మాజీ ఎంపీటీసీ భిక్షపతి ,నేలపోగుల మాజీ ఎంపీటీసీ గుగ్గిళ్ళ నర్సయ్య, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ ,మార్కెట్ కమిటీ మెంబర్ శ్రీలత రెడ్డి, మాజీ సర్పంచ్ కేమిడి సాయిమల్లయ్య బండ్ల గూడెం మాజీ సర్పంచ్ కాటమ్ విజయ్ కుమార్ ,నల్ల నర్సయ్య, పూర్వ విద్యార్థుల ఐక్యవేదిక కన్వీనర్ చెన్నూరు మల్లేశం , ఎంఆర్పిఎస్ నాయకులు రాగళ్ల ఉపేందర్, ఆర్ పి టీవీ చైర్మన్ ప్యాట రాజు, మధు పూర్వ విద్యార్థుల ఐక్యవేదిక ప్రతినిధులు ఏదునూరి వీరన్న,కుంటి రామచందర్ ,ఎదునూరి నాగరాజు ,బోయిని రమేష్, సంజీవ, కార్తీక్ , యాకన్న, వసంత్, శేఖర్, మధు, నాగరాజు, ఆనంద్, రమేష్, సత్యనారాయణ, సంపత్ రెడ్డి,మరియు పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లాయుడ్ గ్యాలరీ అనుమ్ ఎలక్ట్రానిక్స్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

తెలంగాణ లాయిడ్ కంపెనీ ఆర్ ఎం జీవన్ కామినేని, బ్రాంచ్ మేనేజర్ భురంగి సురేంద్ర ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



లాయుడ్ గ్యాలరీ అనుమ్ ఎలక్ట్రానిక్స్ కంపెనీ బ్రాంచీని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ లాయిడ్ కంపెని ఆర్ ఎం జీవన్ కామినేని బ్రాంచ్ సురేంద్ర అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ సమీపంలో నూతనంగా ఏర్పాటుచేసిన లాయుడ్ ఏసీ కంపెనీని హామీదా సిస్టం వారి ఆధ్వర్యంలో గురువారం ప్రారంభించి మాట్లాడారు. ప్రజల కు అత్యంత నమ్మకం కలిగిన లాయిడ్ కంపెనీని సూర్యాపేటలో ప్రారంభించినందుకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని రాష్ట్ర వ్యాప్తంగా లాయిడ్ కంపెనీ బ్రాంచీలు దాదాపు ఆరు ఉన్నాయని అందులో భాగంగా గత సంవత్సరం నల్గొండ జిల్లాలో ప్రారంభించామని ప్రజలు తమ కంపెనీని ఆదరించారని ఈ సంవత్సరం సూర్యాపేటలో ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా హామీదా సిస్టం బాబా ఫరీద్ మాట్లాడుతూ లాయిడ్ కంపెనీ బ్రాంచిని సూర్యాపేట జిల్లా ప్రజలు సద్వినియోగ పరచుకోవాలని ఇందులో బ్రాండెడ్ లాయుడ్ హావెల్స్ కంపెనీ ఏసీలు ఎల్ఈడి టీవీలు, వాషింగ్ మిషన్, తవార్ ఏసిలు, ఫ్రిజ్ లు, తదితరు ఎలక్ట్రానిక్ వస్తువులు అందుబాటులో ఉన్నాయని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లాయిడ్ కంపెనీ ఏఎస్ఎమ్ అనిల్ కుమార్, మార్కెట్ హెడ్ శంకర్, కుతుబుద్దిన్, ఎండి అజయ్, మన్సూర్ భాయ్, యాసీన్ అలీ, యాసరు అహ్మద్, ఎండి ఇంతియాజ్, తదితరులు పాల్గొన్నారు.


# సిపిఎం గ్రామీణ పోరుబాట

పిల్ల కాలువల ద్వారా పిలాయిపల్లి నీళ్లతో చెరువులు నింపి రైతులకు సాగునీరు ఇవ్వాలి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



చౌటుప్పల్ మండలంలోని మందోల్ల గూడెం సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఫిలాయిపల్లి కాల్వను పరిశీలన చేస్తూ గ్రామీణ పోరుబాటలో ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి మాట్లాడుతూ మండలంలోని మందోల్లగూడెం గ్రామంలో పిలాయిపల్లి కాల్వ ను పిల్ల కాలువల ద్వారా గొలుసుకట్టు చెరువులు వాహల్లకుంట నుండి ఎర్రకుంట బీరప్ప కుంట సింగరాయ చెరువు సుమారు మూడు కిలోమీటర్ల పరిధిలో ఈ నాలుగు చెరువుల కాల్వలను పూర్తిచేసి చెరువులు నింపినట్లు అయితే తూర్పు గూడెం మందోల్లగూడెం సింగరాయ చెరువు సప్పిడోలగూడెం కుంట్లగూడెం చిన్నకొండూరు తూర్పు భాగం సుమారు 1500 ఎకరాలు సాగులోకి వస్తుంది కావున ఈ ప్రాంత రైకాంగాన్ని కాల్వ పూర్తి చేసి ఎండుతున్న వరి పొలాలను ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి కొండే శ్రీశైలం మండల కమిటీ సభ్యులు మాజీ ఎంపీటీసీ సభ్యులు చిన్నబోయిన వెంకటేశం శాఖ కార్యదర్శిలు సప్పిడి రాఘవరెడ్డి ఇట్టబోయిన శేఖర్ సప్పిడి లక్ష్మారెడ్డి పాపగండ్ల శంకరయ్య కూరెళ్ళనర్సిరెడ్డి మానె కుమారస్వామి పోచంపల్లి నర్సిరెడ్డి యాట వెంకటేశం దశరథ రెడ్డి వలిగొండ కిషన్ రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.





# గద్వాలకోటలోనిఆక్రమణకుగురైన కొత్తబావినిపునరుద్ధరించండి.

ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ శంకరప్రభాకర్.

ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల.

గద్వాల టౌన్, గద్వాల పట్టణంలోనిసంస్థానాదీసులకాలంనాటిరాజులు నిర్మించినకొత్త బావి పై అక్రమ కట్టడాలనుఆపి, ఆక్రమించిన వారిపైతగు చర్యలుతీసుకోనిఆబావిని ప్రభుత్వంస్వాధీనం చేసుకొనిపురావస్తుశాఖకు అప్పగించి పురాతన నీటినిల్వవ్యవస్థరక్షించాలనితెలంగాణప్రజాఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ శంకరప్రభాకర్,డిమాండ్ చేశారు.గతజనవరినెలలోమున్సిపల్,కమిషనర్,జిల్లాకలెక్టర్,జిల్లాఅదనపుకలెక్టర్,గద్వాలఎమ్మెల్యేకుక్రీడా,ప్రజాసంఘాల,సీనియర్ సిటిజన్ ఫోరం,రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్,నాయకులువినతిపత్రంఅందజేశామనిఆయనఅన్నారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,జోగులాంబ గద్వాల జిల్లాగద్వాల పట్టణంలోబాలురఉన్నత పాఠశాల ముందర ఉన్న కొత్త బావినీకూల్చి అక్రమంగా షాపులను నిర్మిస్తున్నారని,అదిరాజుల కాలం నాటి బావి అనిదానినికాపాడవలసిన బాధ్యత మనపై ఎంతైనా ఉందని, కానీ భావిప్రాంగణంలోకమర్షియల్,కాంప్లెక్స్,కట్టిషెటర్స్ ను రోడ్డుకు పెట్టారని, పక్కనే అనంతకన్వెన్షన్ హాల్యాక్కఎక్సీస్ట్,ఫ్యాన్లను క్రీడా మైదానం వైపు పెట్టారనిదానివలనవాకర్స్,క్రీడాకారులుఅనారోగ్యానికిగురికావడంజరుగుతుందనీ,క్రీడాప్రాంగణంనుకూడాఆక్రమించుకున్నట్లు తెలుస్తుందని ఆక్రమణకుగురైనప్రాంగణమునుపరిశీలించి వట్టి వారిపైతగుచర్యలు తీసుకోవాలని లేని పక్షంలో కరపత్రంలను ముద్రించి,ప్రజలకుఅవగాహన కల్పించి తమ కార్యాచరణనుమొదలు పెడతామని,గతంలో ఎన్నోసార్లుఅధికారులను,ప్రజాప్రతినిధులను కూడా కలిసామని నేటి వరకు దానిపై ఎలాంటి చర్యతీసుకోకుండాఅధికారులు,ప్రజాప్రతినిధులుమౌనంపాటిస్తున్నారని ఆ మౌనం అంతర్యం ఏమోఅర్థంకావడంలేదని,అక్రమనకుగురిఅయిన కొత్త బావి, గద్వాల కోట కూడా అక్రమాలకు గురైందనివెంటనేప్రభుత్వం స్వాధీనంచేసుకొని చారిత్రక కట్టడాలను పునరుద్ధరించాలని ఆయన ఈ సందర్భంగా అన్నారు. లేకపోతే ప్రజా ఉద్యమాలు ఉద్రిక్తం చేస్తామనిఆయనఅన్నారు.



# ప్రపంచంలోనే అతి పెద్ద కళ్లజోడు తయారీ యూనిట్.. 2వేల ఉద్యోగాలు పక్కా! మంత్రి శ్రీధర్ బాబు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ :-




రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధిని ప్రోత్సహిస్తూ తెలంగాణ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడమే మా లక్ష్యమని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు అనుకూల పరిస్థితులున్నాయని తెలిపారు.మంత్రి శ్రీధర్ బాబు ఆయన మాట్లాడుతూ.. "పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా అండగా ఉంటాం. ఇక్కడ పెట్టుబడులు పెట్టి "తెలంగాణ రైజింగ్"లో భాగస్వామ్యం కావాలని పారిశ్రామికవేత్తలకు విజ్ఞప్తి చేస్తున్నా. తెలంగాణలో ఏర్పాటు చేస్తున్న పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు దక్కేలా ప్రభుత్వం చొరవ తీసుకుంటుంది. లెన్స్ కార్ట్ ప్రపంచంలోనే అతి పెద్ద కళ్లజోడుల తయారీ కేంద్రాన్ని తెలంగాణలో ఏర్పాటు చేసేందుకు ముందుకు రావడం అభినందనీయం. దీంతో తెలంగాణ బ్రాండ్ విశ్వ వ్యాప్తంగా అవుతుంది. ఈ ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం, లెన్స్‌కార్ట్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ మధ్య గతేడాది డిసెంబర్ 8న ఒప్పందం(ఏఓయు) కుదిరింది." అని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.ఇప్పటికే లెన్స్‌కార్ట్ కు రాజస్థాన్‌లో అధునాతన కళ్లజోడు తయారీ యూనిట్ ఉంది. కానీ.. మన దగ్గర ఏర్పాటు కాబోయే ప్లాంట్ ప్రపంచంలోనే అతిపెద్ద ప్లాంట్ అని ఐటీ శాఖ మంత్రి స్పష్టం చేశారు. అత్యాధునిక టెక్నాలజీతో ఏర్పాటు కానున్న ఈ ప్లాంట్ తెలంగాణకు తలమానికం అవుతుందని.. తయారీ రంగంలో తెలంగాణను మరింత ముందుకు తీసుకెళ్తుందన్నారు. రూ.1500 కోట్లతో ఏర్పాటు చేయబోయే ప్లాంట్ ద్వారా సుమారు 2వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని వెల్లడించారు. ఈ ప్లాంట్ కు ప్రభుత్వం తరఫున తుక్కుగూడ సమీపంలో రావిర్యాలలో 50 ఎకరాలు కేటాయించినట్లు తెలిపారు. రెండేళ్లలో ఈ ప్లాంట్ లో ఉత్పత్తి ప్రారంభం అవుతుంది. నాలుగేళ్లలో పూర్తిగా కార్యకలాపాలు మొదలవుతాయన్నారు. ఇక్కడ తయారయ్యే ఉత్పత్తులు జపాన్, సింగపూర్, థాయ్‌లాండ్, తైవాన్, ఇండోనేషియా,ఫిలిప్పీన్స్, మలేషియా, వియత్నాం,యూఏఈ, సౌదీ అరేబియా దేశాలకు ఎగుమతి అవుతాయని వెల్లడించారు.

# ఘనంగా యువ నాయకుడి జన్మదిన వేడుకలు

## శుభాకాంక్షలు తెలియజేసిన కొమ్మూరి ప్రతాపరెడ్డి, నూకల బాల్ రెడ్డి



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా, బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు, సామాజికవేత్త జిల్లా సందీప్ జన్మదిన వేడుకలు జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కేకులు కట్ చేపించి,శాలువలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత సామాజిక కార్యక్రమాలలో పాల్గొని ప్రజా సేవ చేస్తూ, రాజకీయాలలో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్ల నాగుల శ్వేతా వెంకన్న, గంగం నరసింహ రెడ్డి, సిద్దులగుట్ట చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్, మండల ఉపాధ్యక్షులు మట్టి బాలరాజ్, నీల రమేష్, సిద్దుల గుట్ట డైరెక్టర్లు నిమ్మ కరుణాకర్ రెడ్డి, తిరుపతిరెడ్డి, నాయకులు గిద్దల రమేష్,బోయిని కొండస్వామి, రంగు అశోక్,హరికృష్ణ,కర్రె నరేష్, బొట్టు గణపతి,జంగిటి నరేష్, అఖిల్, రాజేష్,తదితరులు పాల్గొన్నారు.





# ఆడబిడ్డ వివాహానికి

# పుస్తె మట్టెలు అందజేత...

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంమండలంలో పలు కుటుంబాలకు అండగా నిలిచి ఆదుకుంటున్న చల్ల ఇండస్ట్రీస్ అధినేత, సామాజికవేత్త, లయన్ చల్లా శ్రీనివాస్ రెడ్డి మరో ఆడబిడ్డ వివాహానికి అండగా నిలిచారు.జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం,పడమటి కేశ్వాపూర్ గ్రామం లో పారిశుద్ధ కార్మికుడు గండు కనకయ్య వినోదల కుమార్తె వివాహానికి సుమారు 20,000/- విలువైన పుస్తె మట్టెలను కానుకగా అందజేశారు.ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబమని తెలిసి పుస్తె మట్టెలనుకానుక అందించిన వారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో గ్రామ యువకులు చల్లా తిరుపతి రెడ్డి, రాజుపేట గోపాల్, వేముల మహదేవ్,తాడెం నరేందర్, గిద్దెల భాస్కర్, గిద్దెల రాజు యాచారేణి వెంకటేష్ పాల్గొన్నారు

## రైలు హాల్టింగ్ కు కృషిచేసిన

# ఎంపీ వంశీకృష్ణకి కృతజ్ఞతలు..




ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్లలో కాంగ్రెస్ పార్టీ నాయకులు , పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజి చైర్మన్ గుండేటి, ఐలయ్య యాదవ్, అల్లం సతీష్ ఎంపీ గడ్డం వంశీ కృష్ణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత 4ఏళ్ల క్రితం కరోనా సమయంలో కాజీపేట నుంచి అగ్ని ప్యాసింజర్ను ఓదెల, పొత్కపల్లి, కొలనూరు రైల్వే స్టేషన్ లో హాల్టింగ్ నిలిపివేశారు.పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కేంద్ర మంత్రులతో మాట్లాడి ప్యాసింజర్ హాల్టింగ్కు కృషి చేశారని కాంగ్రెస్ నాయలులు మరియు గ్రామ ప్రజలతో కలిసి రైలు హాల్టింగ్ కృషి చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అల్లం సతీష్ ,పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్, పలకల సాగర్ రెడ్డి, అల్గివెల్లి రవీందర్ రెడ్డి, పలకల కరుణాకర్ రెడ్డి ,శ్రీమంతుల సదానందం,తూడి సమ్మయ్య ,కృష్ణ ,బత్తుల సతీష్ తూడి రాజయ్య,ఆసరి ఎర్రయ్య, మాటేటి సతీష్,నాంసానిపల్లి శంకరయ్య మరియు గ్రామ ప్రజలు, ప్రయాణీకులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ లో సత్తా చాటిన పెద్దపులి నాగారం

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన యువకులు శంషాబాద్ మండలం పెద్దషాపూర్ గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది ఈ యొక్క క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన ఫ్రెండ్స్ సిసి యూత్ యువకులు తమ సత్తా చాటడం జరిగింది క్రికెట్ టోర్నమెంట్ లో విజేతలుగా నిలిచి.. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే.. ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా... కప్పు అందుకోవడం జరిగింది ఏ గ్రామానికి వెళ్లిన క్రికెట్ టోర్నమెంట్లలో పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన యువకులు.. మొదటి స్థానంలో గెలుపొందడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు ఫ్రెండ్స్ సిసి యూత్ టీం యువకులు... దేశపగ జయేందర్, భాగం కుమార్, జెల్ల.కార్తీక్, మాధవ్, మంగమూరి రఘు, కుండే పవన్, సయ్యద్ రషీద్, టేకుమల విగ్నేష్, కావలి శ్రీశైలం, దేశపగ విగ్నేష్, ఎండి ఆఫ్రోజ్, ఎండి ఖజా, కే చందు, కే కళ్యాణ్, బూర్గుల ప్రశాంత్, ఈ యొక్క టీం లీడర్స్ ని గ్రామస్తులు అభినందించారు ఫైనల్ మ్యాచ్ లో 23 బాల్స్, 55 రన్స్ తో భాగం కుమార్, ఈ యొక్క మ్యాచ్ ని గెలుపు దిశగా కొనసాగించడం జరిగింది



## న్యాయవాదులకు ప్రత్యేక పరిరక్షణ

# చట్టాన్ని ఏర్పాటు చేయాలి



ప్రజా గొంతుక న్యూస్,(మార్చి6) సూర్యాపేట: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయవాదులకు ప్రత్యేక రక్షణ చట్టం ఏర్పాటుచేసి, న్యాయవాదుల ఎమ్మెల్సీ ని ప్రకటించాలని ఇండియన్స్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ గాని ప్రభాకర్ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో గురువారం ఐఏఎల్ జిల్లా కౌన్సిల్ సమావేశం గట్ల నరసింహారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. హైకోర్టు, జిల్లా కోర్టు, ఇతర కోర్టులలో మౌలిక సదుపాయాలు, గ్రంథాలయాలు ఏర్పాటు చేసి ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, బడ్జెట్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయవాదులకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. జ్యుడీషియల్ అకాడమీ తరహాలో అడ్వకేట్ శిక్షణ అకాడమీ ఏర్పాటు చేయాలని కోరారు. రాజ్యాంగ పరిరక్షణలో ఇండియన్స్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ నిలబడుతుందని త్వరలో సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ పై సెమినార్ ను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఐఏఎల్ ను న్యాయవాదులు బలోపేతం చేసి తమ హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని అన్నారు. కార్యక్రమంలో ఇండియన్స్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పండ్ల రాములు, జిల్లా గౌరవాధ్యక్షుడు నాతిసవీంద్ర కుమార్, జిల్లా అధ్యక్షుడు బొమ్మ గాని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తొగిటి మురళి, న్యాయవాదులు తలమళ్ల హస్సేన్, గూడూరి శ్రీనివాస్, రౌతు శ్రీనివాస్, రేగట్టె లింగయ్య, వెంకటరెడ్డి, ఓర్సు రాజు, బానోత్ సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎండుతున్న పొలాలు

# పట్టించుకోని ప్రభుత్వం..

## వెంటనే చెరువులు కుంటల నింపాలి...




ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంఎండుతున్న పొలాలకు సాగునీరు అందించాలని సర్పంచుల పోరం మండలం మాజీ అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి అన్నారు. జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలంలో ఒ ప్రకటన ద్వారా వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో 10 సంవత్సరాలు ఒక్క ఎకరం వరి పొలం కూడా ఎండిన చరిత్ర లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 15 నెలల్లోనే భూగర్భ జలాలు అడుగంటి వరి పొలాలు ఎక్కడికక్కడ ఎండిపోతున్నాయని, నీళ్లు అందించక రైతుని ఆరి గోస పెడుతున్నారని అన్నారు.వరి పంట ఎండిపోతున్న, అధికారులు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు. రెండు మూడు రోజులలో చెరువులు,కుంటలకు నీరు అందించి, ఈ ప్రాంతంలోని ఉండే పంటలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో ఇరిగేషన్ ఆఫీస్ వద్ద, చౌరస్తాల వద్ద ,రైతులతో కలిసి ధర్నాలు, రాస్తారోకోలు, దీక్షలు చేపడుతామని హెచ్చరించారు.




# శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్

## ప్రమాద బీమా చెక్కు అందజేత

ప్రజా గొంతు పెద్దపల్లి ప్రతినిధి:పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం హరిపురం గ్రామానికి చెందిన గ్యారవేని శ్రీనివాస్ అలియాస్ డాన్ శీను సంవత్సరం క్రితం శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ లో హరిపురం మాజీ సర్పంచ్ గుండేటి మధు యాదవ్ అనే ఏజెంట్ ద్వారా ఇటీవల 65 వేల ప్రీమియం కట్టించడం జరిగింది.ప్రీమియం చెల్లించిన కొన్ని నెలలకే గ్యారవేని శ్రీనివాస్ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందగ అతని భార్య నామిని భూమక్క కి 22 లక్షల 5 వేల రూపాయల చెక్కు తో పాటు 14 సంవత్సరాల పాటు ప్రతి నెల 9 వేల పెన్షన్ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఈ డి శ్రీనివాస్ రెడ్డి, ఏజిఎం అట్లా సురేష్, ఆర్ ఎం చందా సతీష్, కరీంనగర్ బ్రాంచ్ మేనేజర్ గుర్రం శివకుమార్, డి వో కర్రే కుమార్,సేల్స్ ఆఫీసర్ గుండేట మధు యాదవ్ చేతుల మీదుగా ప్రమాద బీమా చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో డి వో లు బాలాజీ రావు, ఎర్రవెల్లి రామారావు, ఓజ్జా శ్రీనివాస్, మినుపల సాగర్ రావు, షబ్బీర్, సుమలత, సేల్స్ ఆఫీసర్స్, ఎగ్జిక్యూటివ్స్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.